23 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 229 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతరకు గొప్ప ప్రాముఖ్యత ఉంది

### అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 22:**
ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతరకు గొప్ప ప్రాముఖ్యత ఉందని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో నిర్వహించిన నాగోబా దర్బారులో రాష్ట్రమంత్రి కొండ సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకుముందు నాగోబాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగోబా దర్బార్ లో ఆదివాసులు విన్నవించిన సమస్యలను వెంటనే పరిష్కారమే విధంగా చూడాలన్నారు. అనేక గ్రామాలలో ఆదివాసులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటే ఫారెస్ట్ శాఖ తో వారికి సమస్య ఏర్పడిందన్నారు. ఫారెస్ట్ మంత్రిగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మంత్రినీ కోరారు. కేంద్ర పరిధిలోని విషయాలను పరిష్కరించడానికి తాను సైతం కృషి చేస్తానన్నారు.



# దావోస్‌లో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలపై సిఎం రేవంత్ దృష్టి



## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎం రేవంత్ భేటీ

- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ
- హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి



### ఏ ఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన

ఐ అకాడమీకి పియర్సన్ సహకారం


యువతకు ఎఐ శిక్షణ అందించాలన్న సిఎం రేవంత్

### ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

రూ.5వేల కోట్ల పెట్టుబడులు..

సుమారు 4వేల మందికి ఉపాధి

యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం



**హైదరాబాద్,జనవరి 22 వెలుతురు:**
స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జగ్నస్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గంన్స్, అ4ఎఖీ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో–అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీ



# అభివృద్ధి మా విధానం.. హిందుత్వం మా నినాదం..

- కేంద్ర నిధులతోనే కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీల్లో అభివృద్ధి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా ఇయ్యలే
- ఎన్నికల వేళ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో ప్రజలను నమ్మించేందుకు కాంగ్రెస్ యత్నం
- బీఆర్ఎస్ కు ఓటేయడం దండగ
- బీజేపీని ఆశీర్వదించి అత్యధిక స్థానాల్లో గెలిపించండి
- కేంద్రం నుండి అత్యధిక నిధులతోపాటు సీఎస్సార్ నిధులను తీసుకొస్తా...
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- బీఆర్ఎస్ కు షాకిచ్చిన జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ విజయ గణపతి
- బీఆర్ఎస్ నేతలతో కలిసి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన దంపతులు



**కరీంనగర్ వెలుతురు జనవరి 22:**
రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ,



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు కట్టుబడి ఉంటాం

- తెలంగాణబీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్






## స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్

సంసద్ ఖేల్ మహోత్సవ్ లో గవర్నర్



## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

- ఉభయసభల్లో ప్రసంగించకుండా నిష్క్రమణ
- గవర్నర్ తీరుపై సిఎం సిద్ధరామయ్య ఆక్షేపణ
- రాజ్యాంగ విరుద్ధగా ప్రవర్తించారని ఆగ్రహం



**బెంగళూరు,జనవరి22 వెలుతురు:**
తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలోనూ గవర్నర్ వ్యవహారం వివాదాస్పదం అయ్యింది. కొత్త ఏడాదిలో కర్ణాటకలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ ప్రతులను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ చదవకుండా పక్కన పెట్టారు. 'ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ రెండు లైన్లలో తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విభేదాలకు దారితీసింది. ఈ తీరుపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యగా సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా గవర్నర్ థావర్‌చంద్ కాంగ్రెస్ సర్కారు తయారుచేసిన సభా ప్రసంగాలను ఉభయ సభల్లో యథావిధిగా చదివారు. అయితే ఈసారి తన ధోరణిని మార్చుకున్నట్లు తెలుస్తోంది.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

- నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ
- ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం



**న్యూఢిల్లీ,జనవరి 22 వెలుతురు:**
తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది.



## కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

త్రికూటేశ్వరాలయలంలో ప్రత్యేక పూజలు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**పల్నాడు,జనవరి 22 వెలుతురు:**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ

## చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మార్గం

- ఈ భూమండలంలో దారుణమైన చోరీ
- భూముల రీ సర్వే తానే మొదలు పెట్టా
- భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఘనత మాది
- రైతుల గురించి ఏ మాత్రం చిత్తశుద్ధి లేని బాబు
- ఏ రాయి పెట్టి కొలవాలో కూడా తెలియని పెద్దమనిషి
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైసిపి అధినేత జగన్



**అమరావతి,జనవరి22 వెలుతురు:**
భూముల రీ సర్వే అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ

# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**కొమురం భీం,జనవరి22 వేలుతురు:**
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంధ్బంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## అభివృద్ధి మా విధానం..హిందుత్వం మా నినాదం..

అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో "అభివృద్దే మా విధానం... హిందుత్వమే మా నినాదం" పేరుతో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.

## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్



కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలతో తన ప్రసంగాన్ని సిద్ధంచేసిన తీరును ఆయన ముందుగానే ఆక్షేపించారు. దాంతో గురువారం అసలు ఆయన సభకు వస్తారా లేదా అనే ఉత్కంఠ కనిపించింది. అయితే ఎట్టకేలకు సభకు వచ్చిన ఆయన్ను సీఎం ఆహ్వానించారు. దాంతో ఆ ప్రసంగంపై అభిప్రాయభేదాలు పరిష్కారం అయ్యాయనే అభిప్రాయం కలిగింది. కానీ కొద్దిసేపటికే అలాంటిది ఏమీ లేదని అర్థమైంది. ఆయన కేవలం రెండులైన్లు చదివి సభ నుంచి వెళ్లిపోయారు. క్యాబినెట్ సిద్ధం చేసిన ప్రసంగాన్ని చదవకుండా తాను సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని గవర్నర్ చదివారు. ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు. దీనిపై మేం నిరసన తెలియజేయ నున్నాం. అలాగే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం అని సిద్ధరామయ్య అన్నారు. కర్ణాటక అసెంబ్లీ సమావేశాల్లో ప్రారంభం రోజే హైడ్రామా నడిచింది. ఉపాధి హామీ పథకానికి సవరణలు వద్దనే తీర్మానంపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్.. కేవలం రెండు లైన్లు చదివేసి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక పురోగతి వేగాన్ని రెట్టింపు చేయడానికి కట్టుబడి ఉంది. జై హింద్, జై కర్ణాటక!' అంటూ ప్రసంగాన్ని ముగించారు గవర్నర్. దీంతో గవర్నర్ తీరుపై కాంగ్రెస్ నేతలు భగ్గుమన్నారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'లోక్ భవన్ బీజేపీ కార్యాలయంగా మారిందా అని గవర్నర్‌ను ప్రశ్నించారు. గవర్నర్ గహ్లోత్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. 'ప్రతి కొత్త సంవత్సరం గవర్నర్ అసెంబ్లీ ఉమ్మడి సమావేశంలో ప్రసంగించాలి. ఆ ప్రసంగ పత్రాలను క్యాబినెట్ తయారు చేయాలి. ఇది రాజ్యాంగబద్ధమైన అవసరం. నేడు క్యాబినెట్ తయారు చేసిన ప్రసంగాన్ని చదవడానికి బదులుగా.. గవర్నర్ స్వయంగా రూపొందించుకున్న ప్రసంగాన్ని చదివారు. ఇది భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 176, 163ను ఉల్లంఘనల కిందకు వస్తుంది. రాజ్యాంగం ప్రకారం.. ఆయన తన విధులను సక్రమంగా నిర్వర్తించలేదు. అందువల్ల గవర్నర్ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలపబోతున్నాం. సుప్రీంకోర్టును ఆశ్రయించాలా.. వద్దా.. అని పరిశీలిస్తున్నాం' అని సీఎం సిద్ధరామయ్య అన్నారు.

## దావోస్‌లో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలపై సీఎం రేవంత్ దృష్టి

ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్గ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు. ఆదర్శవంతమైన మోడల్గా గుర్తింపు సాధించిందన్నారు. పరిశ్రమల అభివృద్ధి ప్రణాళికలో ఉత్తమ పద్ధతులపై అ4ఎఫ్ చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల నమూనాను విశ్లేషించారు. ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

## ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏ ఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏ ఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏ ఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఏ ఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించా రు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏ ఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్సన్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టు త్వరితగతిన అమలుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏ ఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏ ఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అనువర్తిత పరిశోధనలకు ఇది దోహదపడనుంది.అలాగే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్‌ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్‌లపై అవగాహన కల్పించడంతో పాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించ నున్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు కట్టుబడి ఉంటాం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:**
పేదల ఆకలి తీర్చే పథకం "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని" అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని, తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం నాడు గాంధీభవన్ లో జరిగిన ఓబీసీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలమైన తాము పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పేదల ఆకలి తీర్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. వెనకబడిన తరగతుల( బీసీల) బిడ్డల భవితవ్యానికి అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఆరాధ్య దైవం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ ఆశయాలు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ లక్ష్యాల మేరకు ఆ లక్ష్యాలను చేరుకునే వరకు, తమ పోరాటం కొనసాగిస్తామని ఇందుకు పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలు సహకరించి రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వరకు నడిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఐసిసి ఓబీసీ కోఆర్డినేటర్లు లేక్ రామ్ సాహు, జి, సంజయ్ పాలాజీ , కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, పాల్గొని తమ సందేశాలు అందజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగ జాతీయ అధ్యక్షులు అనిల్ జైహింద్ జారీ చేసిన ఆదేశాల మేరకు, కార్యక్రమాన్ని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, స్థాయిలో సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించి అమలు చేయడం జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. భాగ్యనగరంలో త్వరలో జరిగే జాతీయస్థాయి ఓబీసీ మహాసభకు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ హాజరుకానున్నారని, ఇందుకు మనం పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలకాలని సమావేశంలో తీర్మానం చేశారు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సభా సమావేశం హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేసింది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు ( బీసీలకు) ఓబీసీలకు నిబద్ధతతో సేవలు అందజేసిన నాయకులకు విస్తృత ప్రాతినిధ్యం కల్పించేందుకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వెనుకబడిన తరగతుల కు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు 42 శాతం కేటాయింపుకు కృషి చేస్తామని దానికి అత్యున్నత ప్రాధాన్యత కల్పించడం తమ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లాల బాధ్యులు, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మార్గం

చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని స్పష్టం చేశారు. 2019కు ముందు భూములు సర్వే చేయడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీనే లేదని, తన పాదయాత్ర సమయంలోనే భూముల రీ సర్వే చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని జగన్ అన్నారు.2019 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సమగ్ర భూ సర్వే చేపడతామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి పారదర్శకంగా భూముల రీ సర్వే నిర్వహించామని జగన్ అన్నారు. రైతులకు, భూ యజమానులకు వివాదాలు లేకుండా, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా శాశ్వత భూ పత్రాలు అందించామని తెలిపారు. భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. బ్రిటిషర్ల కాలంలో దాదాపు వందేళ్ల క్రితం జరిగిన భూ సర్వే తర్వాత మళ్లీ 2020 డిసెంబర్ 21న భూముల రీ సర్వే ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏనాడైనా ఇలాంటి సమగ్ర భూ సర్వే చేశారా? అని ప్రశ్నించారు. క్రయవిక్రయాలు జరిగినా, కుటుంబాల మధ్య భూ పంపకాలు జరిగినా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవస్థను రూపొందించామని అన్నారు. అలాగే రాష్ట్రంలో 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఒక రికార్డని.. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులను నియమించడం, ఒక్క నోటిఫికేషన్‌తోనే 1.34 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం కూడా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయా లేనన్నారు. యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీతో భూముల రీ సర్వే నిర్వహించామని, గ్రామ సచివాల యాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు జరిగేలా వ్యవస్థను తీసుకొచ్చామని జగన్ అన్నారు. భూ సర్వే అంటే ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలియదన్నారు. సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారని విమర్శించారు చంద్రబాబు సర్వేలో అసలు సర్వే రాళ్లు లేవన్నారు. 'సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారు. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి సర్వే అంటున్నారు. పాస్ బుక్‌ల విషయంలో మేం చేసిందే చేస్తున్నారు.. మేం ఇచ్చిన వాటికే కేవలం రంగు మార్చారంతే. ట్యాంపర్ చేయలేని పాస్‌బుక్‌లు ఇవ్వాలన్నదే మా తపన. పైగా వాటిల్లో విపరీతమైన తప్పులు ఉంటున్నాయి. కమిషన్లు తీసుకుని పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నారు. 22ఏ గురించి బాబు మాట్లాడం ఆశ్చర్యమేస్తోంది. 22ఏలో అడ్డగోలుగా భూములు పెట్టిన చరిత్ర బాబుది. 35లక్షల 40 వేల ఎకరాలపై 20.24 లక్షల మంది రైతులకు శాశ్వత హక్కులు కల్పించాం. 27.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు కల్పించాం. చుక్కల భూముల సమస్యలను కూడా మేం పరిష్కరించాం. ఇనాం భూములపై లక్షా 60 వేల మందికి హక్కులు కల్పించాం. 1.54 లక్షల ఆదివాసీలకు 3.26 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించాం. రూ. 55.79కు మేం పట్టాదార్ పాస్‌బుక్ ఇస్తే.. చంద్రబాబు రూ. 76కు పాస్‌బుక్ ఇస్తున్నారు. మేం పాతిన రాళ్లపై ఉన్న పేర్లను తొలగిస్తున్నారు.. ఇందుకోసం రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సర్వే అంటే ఏంటో కూడా తెలియదు అన్నట్లు సాగుతోంది చంద్రబాబు సర్కార్ వ్యవహారం. సర్వే అంతిమ లక్ష్యాన్ని నీరుగారుస్తోంది చంద్రబాబు సర్కార్' అని ధ్వజమెత్తారు వైఎస్ జగన్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం కోసం తాను చేసిన ప్రయత్నాలు, తీసుకున్న చర్యలను జగన్ సవివరంగా వివరించారు. గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు మొదలుకొని, వాటిల్లో ఒక్కోదాంట్లో పది మంది సిబ్బంది నియామకాలను కూడా ఆయన గుర్తు చేశారు. సమగ్ర భూ సర్వే విజయవంతం అయ్యేందుకు రికార్డు స్థాయిలో 40 వేల మంది సిబ్బందిని పురమాయించామని చెప్పారు. సిబ్బంది మొత్తానికి ఆధునిక టెక్నాలజీపై శిక్షణ ఇప్పించేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం కూడా చేసుకున్నామని, హెలికాప్టర్లు, డ్రోన్లతో సర్వే నిర్వహించామని జగన్ వివరించారు. 'మా హయాంలోనే మొదటిసారి డ్రోన్లతో సర్వే జరిగింది. కోట్ల సర్వే రాళ్లను ఉచితంగా రైతులకు అందించాం. వాటిపై భూసర్వే-భూరక్ష అని రాయించాం' అని తెలిపారు. సర్వేలో ఎక్కడా రాజీ పడలేదని, భూమి కొలతల్లో ఐదు సెంటీమీటర్ల తేడా కూడా లేకుండా కచ్చితమైన సర్వే చేశామన్నారు. ఇందుకోసం రూ.ఆరు వేల కోట్లు ఖర్చయినా వెనుకాడలేదని... ఈ కృషిని గుర్తించే కేంద్ర ప్రభుత్వం ఎ÷-లాటినమ్ గ్రేడ్ ఇచ్చిందని, రూ.400 కోట్ల రాయితీ కూడా వచ్చిందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఈ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినాసరే.. చంద్రబాబు తన పాత అలవాటు ప్రకారం 'అంతా నేను చేశాను' అంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలో జరిగిన భూముల రీసర్వేను ఎన్నో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొనియాడాయని జగన్ తెలిపారు. కేరళ, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర అధికారులు కూడా అధ్యయనం జరిపారని, సర్వే ఆఫ్ ఇండియా, నీతి ఆయోగ్, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఈ సర్వేను ఎంతగానో మెచ్చుకున్నారని చెప్పారు.

# కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్దంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు. ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు. అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హారతులతో స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా

**హైదరాబాద్,జనవరి 22( వేలుతురు):**
గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

వెలుతురు

# స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్

హైదరాబాద్,జనవరి 22( వేలుతురు):
ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్‌కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ్ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోద్రేజ్ చైర్మన్‌తో తెలంగాణ మంత్రుల భేటీ

- ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చ
- హైదరాబాద్ సందర్శించాలని కోరిన శ్రీధర్ బాబు



దావోస్,జనవరి 22 వేలుతురు:
ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం, హైదరాబాద్‌లో ఉన్న గోద్రేజ్ క్రీమ్‌లైన్ డెయిరీ ప్లాంట్‌ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు ముఖ్యంగా స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్‌ను హైదరాబాద్‌కు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

- ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం
- సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ



దావోస్,జనవరి 22 వేలుతురు:
ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

# మేడారం జాతరకు రోడ్ల నిర్మాణం

- రూ. 165 కోట్లతో రహదారుల పటిష్టత
- 418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం



ములుగు,జనవరి 22 వేలుతురు:
ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.
- ఫిబ్రవరి 27కు బదులు 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసిల మహాధర్నా...



హైదరాబాద్ జనవరి 22 ( వేలుతురు ):
ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ రాష్ట్రాల స్థాయిలో ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం నగరంలో గండి పేట శివారు ప్రాంతం లో నిర్వహించిన ఓసి జేఏసీ జాతీయ ఐకాస నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి జేఏసీ జాతీయ సలహాదారు పెండ్యాల కేశవ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు, ఉపాధ్యక్షుడు బుచ్చిరాం రెడ్డి తో కలిసి సమాఖ్య జాతీయ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఏర్పాటు చేసిన 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి కుట్రలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న కుట్రల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించగా మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులను సైతం ఆ వర్గాల వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50శాతం రిజర్వేషన్లలో ఓసి వర్గాలవారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇట్టి దిమాండ్ల సాధనకు ముందుగా నిర్ణయించిన ఫిబ్రవరి 27 కు బదులు ఫిబ్రవరి 23సోమవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేసీసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఓసి ల జాతీయ స్థాయి మహాధర్నాకు రాజకీయాల కతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. . ఈ సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ సలహాదారుడు పెండ్యాల కేశవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు,ఉపాధ్యక్షుడు కటంగూరి బుచ్చిరాం రెడ్డి, అవోపా అధ్యక్షుడు రేణికుంట్ల నమశ్శివాయ ఉమ్మడి కరీంనగర్ జిల్లావీఓసి ఐకాస అధ్యక్షుడు జున్నూతుల రాజిరెడ్డి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహా రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ చకిలం రమణయ్య, తౌట్ రెడ్డి రాజి రెడ్డి గౌతం శర్మ, అయిత బాల్ రాజేశం, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

- 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్
- తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోనే ఇంతటి విజయం
- ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది
- బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు
- వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు
- పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్




హైదరాబాద్,జనవరి 22 వేలుతురు:
తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025–26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020–21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ÷–రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చెడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపార్శ,÷ంద్రప్రభుత్వం సహకారంతో పాటు ప్రవైట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో రైస్ మిల్లులు ఆధారపడుతున్నాయని,ఇటీవల ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వలస వచ్చిన కార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవడంతో కొనుగోళ్ల పక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితి తిరిగి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను స్థిరమైన కార్మిక వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకతను ఆయన సూచించారు. అదే విదంగా మిల్లింగ్ రంగం గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పాటించిన మిల్లర్లకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తప్పిదాలకు పాల్పడితే మాత్రం చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా నిబంధనల అమలులో సిబ్బంది కఠినంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. అదే సమయంలో డిఫాల్ట్ అయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రసక్తే లేదని ,పౌర సరఫరాల శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిందేనన్నారు. పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి కనుగుణంగా ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో మిల్లుల పరిశ్రమని ప్రోత్సహించే విదంగా విధివిదానలను త్వరలో ప్రకటించ నున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మరిన్ని నిత్యావసర సరుకుల సరఫరాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డ్రైయర్లు ,పాడి క్లినర్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,అన్ని వేళల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

- పట్టుబడ్డ 270మందికి జైలు శిక్ష

హైదరాబాద్,జనవరి 22( వేలుతురు):
2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్‌లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి.
డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

# బ్యాంకుల్లో ఐదురోజుల పని విధానానికి డిమాండ్

- 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మె

హైదరాబాద్,జనవరి 22( వేలుతురు):
దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలుహెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ), జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టార్(ఃజీనీతినిణ ÷ూఃఇబినీస)లో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఖాతాదారులు సైతం తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించుకునేందుకు జరుగుతున్న సమ్మెకు మద్దతు పలకాలని ఆంజనేయ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.2024 మార్చిలో వేతన సవరణ సెటిల్‌మెంట్ సమయంలో మిగతా రెండు శనివారాలు కూడా సెలవు ఇచ్చేందుకు ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబీఏ), యూఎఫ్‌బీయూ మధ్య అంగీకారం కుదిరింది. తాజాగా ప్రకటించిన ఈ సమ్మె కార్యరూపం దాలిస్తే.. ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలపై వరుసగా మూడు రోజుల పాటు ప్రభావం పడనుంది. జనవరి 25, 26 తేదీల్లో బ్యాంకులకు సెలవులు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులు ఆదివారాలతో పాటు రెండవ, నాలుగో శనివారాలు సెలవు పొందుతున్నారు.

# తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

- నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి 22( వేలుతురు):
తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు.
తిరువనంతపురం– చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి–ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం– చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

# సంపాదకీయం.. గిరిజన జాతర.. మేడారం !

కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుతమైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణేతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్ట, గాలీ,నీరు, రాయీరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్దికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యాయని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్దానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గద్దమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.



## మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

**- జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు**

**- బెల్లం కొరుగోళ్లకు విపరీతమైన గిరాకీ**

**ములుగు,జనవరి22( వెలుతురు):**

మేడారంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది.గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు. ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో బెల్లం అమ్మకాలకు గిరాకీ పెరిగింది. దీనిని బంగారంగా భావించి అమ్మవార్లకు సమర్పిస్తారు.

## గాయని జానకి ఇంటి విషాదం

**- కుమారుడు మురళీకృష్ణ అస్తమయం**



**చెన్నై,జనవరి22( వెలుతురు):**

దక్షిణాది ప్రముఖ గాయని ఎస్.జానకి ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆమె ఏకైక కుమారుడు మురళీకృష్ణ (65) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని గాయని కె.ఎస్ చిత్ర సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 'మేమంతా ఎంతో ఇష్టపడే సోదరుడు, మన ప్రియమైన జానకి అమ్మగారి ఏకైక కుమారుడు మురళీ ఆకస్మికంగా మరణం ఎంతో షాక్‌కి గురి చేసింది. మంచి సోదరుడిని కోల్పోయాం. భరించలేని ఈ దుఃఖాన్ని, విషాదాన్ని అధిగమించేందుకు జానకమ్మకు ఆ భగవంతుడు అపారమైన శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. మురళీ ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నా' అని చిత్ర పోస్ట్‌లో పేర్కొన్నారు. మురళీకృష్ణ జానకి కుమారుడిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సుప్రసిద్ధ భరతనాట్య కళాకారుడు. శాస్త్రీయ నృత్యంలో మంచి ప్రావీణ్యం ఉన్న ఆయన, పలువురు విద్యార్థులకు శిక్షణ కూడా ఇచ్చారు. అంతేకాకుండా, నటనపై ఉన్న ఆసక్తితో 'వినాయకుడు', 'మ్లలెపువ్వు' వంటి చిత్రాల్లో నటించారు. కన్నడ సినిమా 'కూలింగ్ గ్లాస్'కు రచయితగానూ వర్క్ చేశారు. మురళీ కృష్ణకు భార్య ఉమ, ఇద్దరు కుమార్తెలు వర్ష, అప్సర ఉన్నారు.

## చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు

**- వసంత పంచమి పుణ్యతిథి శుభప్రదం**

**- అక్షరాభ్యాసాలకు ప్రత్యేకం**

**బాసర,జనవరి22( వెలుతురు):**

మాఘ మాసం అంటేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈ వసంత పంచమిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాలు.. బాసర, వర్గిల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిషత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు. ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారుజామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయం తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయమని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు. ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకేతం. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని దర్శించుకునే భక్తులంతా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు.



అంతేకాకుండా ఈ రోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథి అని పండితులు వివరిస్తారు. అమ్మవారికి.. పసుపు రంగులో ఉండే కేసరి, పులిహోర, పసుపు రంగు తీపి పదార్థాలను నైవేద్యంగా నివేదిస్తారు. వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. అందుకే తెలంగాణలోని నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు.. కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవి పూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారు వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదమని పండితులు చెబుతున్నారు. ఈ రోజున చదువు ప్రారంభిస్తే పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పండితులు చెబుతున్నారు. పురాణాల ప్రకారం వసంత పంచమి అనేది జ్ఞాన దేవత సరస్వతి దేవి పుట్టిన రోజు కావడంతో పాటు వసంత రుతువు కూడా ప్రారంభమవుతుంది. అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్సుద్ధి కలుగుతుంది. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుస్తకాలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసంబంధిత వస్తువులను దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు..

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం**

**- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్**

**మాస్కో,జనవరి22( వెలుతురు):**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు




అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

## యూరియా సరఫరా లో ప్రవేశపెట్టిన ఆన్లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలి

**- వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సంచాలకులు బి.గోపి ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:**
రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా యూరియా సరఫరా లో ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ విధానం వల్ల సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆన్లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగమ్ గౌడ్ హైదరాబాదులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో వ్యవసాయ సంచాలకులు బి.గోపి గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ టెక్నాలజీ పై అవగాహన లేని రైతులు యాప్ లో బుక్ చేసుకోవడం సాధ్యం గాక,కొంత మంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు యూరియా బుక్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా 40 నుండి 45 కిలోమీటర్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో యూరియా వచ్చిందని అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారని ఒక్క యూరియా బస్తా కోసం అనేక తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ ను సస్పెండ్ చేయడం అన్యాయం

**- ఉస్మానియా యూనివర్సిటీ వీసీ, రిజిస్టర్ బీసీలపై కక్ష కట్టారు**
**- బీసీలపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రొఫెసర్ మనోహర్ ను విధుల్లోకి తీసుకోవాలి**
**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:**
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా పని చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ మనోహర్ ను అకారణంగా యూనివర్సిటీ విసీ రిజిస్టర్ సస్పెండ్ చేశారని ఇది చాలా అన్యాయమని అన్యాయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమోషన్ పొందని యూనివర్సిటీ అధ్యాపకుల తరపున ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) గత యాభై రోజులుగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న వారికి నాయకత్వం వహిస్తున్న ఆచార్య మనోహర్ రావు ను సస్పెన్షన్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉపాధ్యాయుల సమస్యల గురించి పోరాడుతుంటే సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజస మన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోనీ ప్రొఫెసర్ మనోహర్ ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని లింగంగౌడ్ హెచ్చరించారు.

## పిల్లలను సంప్రదాయ కళల్లోనూ ప్రోత్సహించాలి




**వెలుతురు, హైదరాబాద్ జనవరి 22 :**
పిల్లలను చదువుతో పాటు సంప్ర దాయ కళల్లో రాణించేలా ప్రోత్స హించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అ ధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో సంక్రాంతి సంబురాలు- 20 26 రవీంద్రభారతిలో ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎంపీ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన సంస్కృ తి విశ్వవ్యాప్తంగా వర్ధిల్లుతోందన డానికి థాయ్ లాండ్ లో రామా యణ నృత్య రూపకాలు ప్రదర్శి స్తుండటమే నిదర్శనం అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా సంగీత, నృత్యాలతో పాటు క్రాఫ్ట్ వంటి సృజనాత్మక రం గాల వైపు దృష్టి సారించాలని అన్నారు. పిల్ల లో దాగివున్న ప్రతిభను ప్రోత్సహిం చి వారిని అన్ని రంగాలలో రాణిం చే విధంగా నాట్యగురువులు కృషి చేయాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో దైవజ్ఞశర్మ, మ్యూజిక్ డాన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ అనంత లక్ష్మి, నాట్యగురువు అన్నమరాజు క్రిష్ణప్రి య, విజయలక్ష్మి, నిర్వాహ కులు వీరేశ్ యాదవ్, నాట్యగురు వు డా.ఎం.ఏక వీర, ఉమామహే శ్వరి, అనిత, కేవీ జ్యోతి, కీర్తన పాల్గొన్నా రు.

## ఎమ్మెల్యే విజయుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బిఆర్ఎస్ నాయకుడు సామాజిక కార్యకర్త వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 22:**



జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన సందర్భంగా అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై ఎంపీ చేసిన దాడిని, అనుచిత వ్యాఖ్యలను బి ఆర్ ఎస్ నాయకుడు ,సామాజిక కార్యకర్త వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఒక శాసనసభ్యుడిని గౌరవించాలనే కనీస స్పృహ లేకుండా, ప్రోటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ఎంపీ వ్యవహరించడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు. శంకుస్థాపన కార్యక్రమంలో ప్రోటోకాల్ లేని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చేత కొబ్బరికాయ కొట్టించడాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేక "కొబ్బరికాయ కొట్టడానికి ఎవడ్రా నువ్వు?" అంటూ ఒక దళిత ఎమ్మెల్యేపై ఎంపీ రెచ్చిపోయి దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. రౌడీయిజం చెలాయించాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, ఎమ్మెల్యే విజయుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## అబిడ్స్‌లోని హోటల్ ప్యాలెస్ హైట్స్‌లో 'ద నేషనలిస్టిక్ థింకర్స్ ఫోరం' ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని పురస్కరించుకుని అడ్వకేట్లు నిర్వహించిన నేషనల్ పేట్రియాట్స్ డే నిర్వాయించారు

**బషీర్ బాగ్ వెలుతురు 22 జనవరి :**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ భావనకు ప్రతీక అని, ఆయన లేకుండా జాతీయవాదంపై చర్చ అసంపూర్తిగా మిగిలిపోతుందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. అబిడ్స్‌లోని హోటల్ ప్యాలెస్ హైట్స్‌లో 'ద నేషనలిస్టిక్ థింకర్స్ ఫోరం' ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని పురస్కరించుకుని అడ్వకేట్లు నిర్వహించిన నేషనల్ పేట్రియాట్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేతాజీ జయంతి తప్ప వర్ధంతి లేని మహనీయుడని పేర్కొన్న కిషన్ రెడ్డి, "మీరు రక్తం ఇవ్వండిఉ నేను స్వాతంత్ర్యం తీసుకొస్తా" అని బ్రిటిష్ పాలకులను వణికించిన అసమాన్య దేశభక్తుడు నేతాజీ అని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం నేతాజీకి తగిన గుర్తింపు దక్కలేదని, అయితే వాజ్‌పేయి, నరేంద్ర మోదీ ప్రధానులైన తర్వాత ఆయనకు సముచిత గౌరవం కల్పించేందుకు అనేక చర్యలుక్ చేపట్టారని చెప్పారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహావిష్కరణ జరగడం తన అదృష్టమని తెలిపారు. ప్రధాని మోదీ నేతాజీ ఆలోచనలను ఆచరణలోకి తీసుకొస్తూ అఖండ భారత నిర్మాణానికి కృషి చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, ఖేలో ఇండియా వంటి సంస్కరణలతో 'వికసిత భారత్' లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తోందని వివరించారు. జీ20 దేశాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలవడంతో పెట్టుబడులు పెరిగాయని, 2025లో 81 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ వచ్చినట్టు తెలిపారు. చంద్రయాన్ విజయాలు, సెమీకండక్టర్లు, క్రిటికల్ మినరల్స్ రంగాల్లో పురోగతి దేశ గౌరవాన్ని పెంచాయని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి నిర్ణయాలు జాతీయ ఏకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. న్యాయ సంహితలు సక్రమంగా అమలవ్వడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని, వికసిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



బషీర్ బాగ్ వెలుతురు 22 జనవరి: ఫిబ్రవరి 27కు బదులు 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసిల మహాధర్నా.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ రాష్ట్రాల స్థాయిలో ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం నగరంలో గండి పేట శివారు ప్రాంతం లో నిర్వహించిన ఓసి జేఏసీ జాతీయ జేఏసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి జేఏసీ జాతీయ సలహాదారు పెండ్యాల కేశవ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు, ఉపాధ్యక్షుడు బుచ్చిరాం రెడ్డి తో కలిసి సమాఖ్య జాతీయ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి కుట్రలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న కుట్రల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించగా మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులను సైతం ఆ వర్గాల వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50శాతం రిజర్వేషన్లలో ఓసి వర్గాలవారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇట్టి దిమాండ్ల సాధనకు ముందుగా నిర్ణయించిన ఫిబ్రవరి 27 కు బదులు ఫిబ్రవరి 23సోమవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఓసి ల జాతీయ స్థాయి మహాధర్నాకు రాజకీయాల కతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ సలహాదారుడు పెండ్యాల కేశవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు,ఉపాధ్యక్షుడు కటంగూరి బుచ్చిరాం రెడ్డి, అవోపా అధ్యక్షుడు రేణికుంట్ల నమశ్శివాయ ఉమ్మడి కరీంనగర్ జిల్లావీఓసి ఐకాస అధ్యక్షుడు జున్నూతుల రాజిరెడ్డి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ చకిలం రమణయ్య, తౌట్ రెడ్డి రాజి రెడ్డి గౌతం శర్మ, అయిత బాల్ రాజేశం, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## గోవుల అక్రమ రవాణా, స్మగ్లింగ్ పై సంపూర్ణ నిషేధం విధించాలి

**- అఖిల భారత హిందూ మహాసభ జాతీయ అధ్యక్షురాలు రాజ్యశ్రీ చౌధురి**



బషీర్ బాగ్ వెలుతురు 22 జనవరి: భారతదేశాన్ని సంపూర్ణ హిందూ రాష్ట్రంగా నిర్మించాలనే లక్ష్యంతో, గోవధం, గోవుల అక్రమ రవాణా స్మగ్లింగ్ పై సంపూర్ణ నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆలయాలు, మందిరాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శిస్తూ ప్రార్థన యాత్ర జనవరి 10 న ప్రారంభమైందని, ఈ యాత్ర ఫిబ్రవరి 15 న మథురాలో ముగుస్తుందని అఖిల భారత హిందూ మహాసభ జాతీయ అధ్యక్షురాలు రాజ్యశ్రీ చౌధురి వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గోమాత భారతీయ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి, సేంద్రియ వ్యవసాయానికి, పునరుత్పాదక శక్తికి మూలాధారం అని పేర్కొన్నారు. గో మయం, గో మూత్రం పదార్థాల ఆధారంగా సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ యువతకు లక్షల సంఖ్యలో ఉపాధి కల్పించవచ్చని తెలిపారు. హిందూ రాష్ట్రంలో దేవాలయాలు ప్రభుత్వ నియంత్రణ నుంచి పూర్తిగా విముక్తం కావాలని, ఆలయ ఆదాయాలపై పన్నులు లేకుండా భక్తుల విరాళాలన్నీ గోరక్షణ, గో ఆధారిత పరిశ్రమలు, గురుకుల విద్యా వ్యవస్థ, సేంద్రియ వ్యవసాయం, నిరుపేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమాలకే వినియోగించాలని ఆమె డిమాండ్ చేశారు. దేశం ఒక హిందూ రాష్ట్రంగా మారితే అది కేవలం మతపరమైన వ్యవస్థ కాదని, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, నైతిక విలువల ఆధారంగా ప్రపంచానికి మార్గదర్శక దేశంగా అవతరిస్తుందని ఆమె వివరించారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సు, ఆధ్యాత్మికత అందించే కేంద్రంగా భారత్ నిలవాలన్నదే తమ లక్ష్యమని రాజ్యశ్రీ చౌధురి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జి.మల్లికార్జున, కార్యదర్శులు అజయ్ కుమార్, నవీన్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస చారి స్వామి, జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి. అనూరాధ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగాపురం పద్మ, ఇతర రాష్ట్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో ఘోర బస్సు ప్రమాదం



**హైదరాబాద్ జనవరి 22 (వెలుతురు):**
మరో ఘోర బస్సు ప్రమాదం బుధవారం అర్ధరాత్రి దాటాక, నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఏఆర్బీసీవీఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్ట వద్ద ఘోర ప్రమాదానికి గురైంది. బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. ఢీకొన్న వెంటనే బస్సుకు మంటలు అంటుకున్నాయి. అటుగా వెళ్తున్న డీసీఎం డ్రైవర్ బస్సు అద్దాలను పగులగొట్టడంతో 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. స్వల్ప గాయాలైన పదిమందికి పైగా ప్రయాణికులకు నంద్యాల ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.



బషీర్ బాగ్ వెలుతురు 22 జనవరి : రామంతపూర్ లో గల శ్రీ మార్కండేయ దేవాలయంలో మార్కండేయ జయంతి సందర్భంగా దేవాలయ అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు అందరూ మార్కండేయ యజ్ఞం నిర్వహించారు

## రహదారి భద్రతపై అవగాహన సదస్సులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 22**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మరియు దోమకొండ మండలాల్లోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్రాను ఉప్పల్వాయి,గ్రాను పోస్సాయణపేట,గ్రాను రామారెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల దోమకొండ మరియు జూనియర్ కళాశాల దోమకొండలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలో యూరియా బస్తాలకు ఇబ్బంది రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ

**- వందల సంఖ్యలో క్యూలైన్ లో రైతులు పదుల సంఖ్యలో బస్తాలు పంపిణీ**
**- రైతులకు సరిపడా యూరియా బస్తాలు పంపిణీ చేయాలి**
**- మంచాల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాలరమేష్**



**మంచాల వెలుతురు జనవరి 22:**
మంచాల మండలం కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ మాట్లాడుతూ మంచాల మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు గత నాలుగు రోజుల నుండి మహిళలు సైతం క్యూలైన్ లో నిలబడి యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్న ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు వందల సంఖ్యలో రైతులు క్యూలైన్ లో ఉంటే పదుల సంఖ్యలో కూడా యూరియా బస్తాలు పం పిణీ చేయడంలేదు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన అంటే ఇదేనా రైతులను నట్టేట ముంచడమేనా ప్రజాపాలన రైతుని రారాజుని చేయడమే మాలక్ష్యం అని గొప్పలు చెప్పు కునే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కనీసం రైతులని పట్టించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వపాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా చేయడం జరిగింది అన్నారు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని గొప్పలు చెప్పే ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదు అని అన్నారు వెంట నే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు స రిపడా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ప్రభుత్వంపై ఉద్యమం చేస్తాం అని అన్నారు



**చీరాల రమేష్**
మంచాల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు

## పసునూరి రవీందర్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 22:**
నార్కట్ పల్లి పట్టణానికి చెందిన పసునూరి రవీందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లెంల ముత్తయ్య మట్టిపెల్లి రాజు పుల్లెంల మహేష్ కొప్పు శ్రవణ్ పసునూరి శ్రీనివాస్ గడ్డం శివరాం పుల్లెంల శ్రీను మిరియాల రాములు తదితరులు పాల్గొన్నారు

## రవీందర్ కి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 22:**
నార్కట్ పల్లి పట్టణానికి చెందిన పసునూరి రవీందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు మంద గిరి ప్రసాద్ మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అమానగంటి ఐలయ్య సిపిఎం జిల్లా నాయకుడు చింతపల్లి బయ్యన్న కొప్పు శ్రవణ్ మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి గ్రామంలో నార్కట్పల్లి కామినేని హాస్పిటల్ వారిచే ఉచిత దంత వైద్య శిబిరం.

**మునుగోడు వెలుతురు జనవరి 22:**



గురువారం రోజున మన కొంపల్లి గ్రామంలోని హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు కామినేని హాస్పిటల్ వైద్య బృందం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. మన గ్రామానికి చెందిన డాక్టర నామోజు నైతిక తండ్రి రత్నాచారి కామినేని వైద్య కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతూ ఈ రోజు మన గ్రామ పాఠశాల విద్యార్థులకు కామినేని వైద్యులతో కలిసి ఉచిత దంత వైద్య పరీక్షలు చేయడం మన గ్రామానికె గర్వకారణం. కొంపల్లి గ్రామ ప్రజల తరపు నుండి కామినేని హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మన గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మక్కెన అప్పారావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కామినేని హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని శాలువతో సత్కరించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో చింతల శ్రీను, బోయపర్తి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ని కలిసిన బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పానుగంటి విజయ్ గౌడ్, కార్యదర్శి ఆనగంటి కృష్ణ

**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:**



గురువారం రోజున హైదరాబాదులో మత్స్య కార్పోరేషన్ ఆఫీసులో కలిసిన బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని వారు కోరారు. చెరువులో చేపలు పట్టడానికి బోటు సౌకర్యం కల్పించాలని , ఐస్ బాక్సులు మరియు వాహనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.చెరువులో సరైన సౌకర్యాలు లేక పోవడం,చెరువులని పునరుద్ధన చేయకపోవడం వలన చేపల రాబడి తక్కువగా వస్తున్నది. కాబట్టి చెరువులను వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు .అదేవిధంగా కొన్ని గ్రామాలలో మత్స్య సొసైటీ లేక మత్స్య కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు .వారికి వెంటనే సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు .తెలంగాణలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున చెరువులు,కుంటలు కబ్జాలకు గురికావడం జరిగింది .కబ్జా కారుల చేతిలో ఉన్నటువంటి భూమిని వెంటనే విముక్తి చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ స్పందిస్తూ వీటిపై త్వరలో నివేదిక తెప్పించుకొని శాశ్వత పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలియజేశారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లగొండ వెలుతురు జనవరి 22:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నూతన సంవత్సర క్యాలెండర్ (2026) ను



నల్లగొండ మండల విద్యాధికారి శ్రీమతి కత్తుల అరుంధతి గారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన తపస్ నల్లగొండ మండల రూరల్ శాఖ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తపస్ నల్లగొండ మండల రూరల్ అధ్యక్షులు అన్నెబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నిమ్మనగోటి రామకృష్ణ, తపస్ రాష్ట్ర వెబ్ సైట్, డిజిటల్ విభాగం కో కన్వీనర్ కంచనపల్లి విజయ్ కుమార్, తపస్ సీనియర్ కార్యకర్తలు వీరమళ్ల మల్లికార్జున్, దగ్గు రవి, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

### - ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 22:**
గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నియెజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) 212 లబ్ధిదారులకు మంజూరైన 90 లక్షల 87 వేలు రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ లు గుత్తా మంజుల–మాధవ్ రెడ్డి, నర్రా వినోద – మోహన్ రెడ్డి, అని మండాలల అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరంతో మన నియెజకవర్గం కి నేటికి 18 కోట్ల 24 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశాం పేద వారికి ఆసరగా ముఖ్యమంత్రి సహాయ నిధి.. 100 పడకాల ఆసుపత్రి ని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ట్రామ కేర్ సెంటర్, సిటీ స్కాన్ లను ఏర్పాటు చేశాం రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చిత బస్సు ప్రయాణం కల్పించాం. గత ప్రభుత్వంలో 08 లక్షల కోట్లు అప్పు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి కష్టం గురించి ఆలోచన చేస్తుంది. మన నియెజకవర్గంలో 3500 ఇండ్లు కేటాయించాం., మార్చిలో 3500 ఇండ్లు ఇస్తాం. 212 చెక్కులను అందుకుటున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు



## క్యాలెండర్ ఆవిష్కరణ





**గుండాల జనవరి 22(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ కాలి పద్మ వెంకన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాలి పద్మ వెంకన్న మాట్లాడుతూ మన గ్రామంలో ప్రతి ఇంటికి క్యాలెండర్లను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోరం వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ మల్లెపాక సురేష్, వార్డు సభ్యులు మోహన్, శ్రీను, మలిపెద్ది సుమతి, పాల సంఘం చైర్మన్ మలిపెద్ధి సోమిరెడ్డి,నాయకులు జోగు కుమార్, మచ్చ మల్లారెడ్డి, మల్లిపెద్ది మమతా సురేందర్ రెడ్డి, మొగిలిపాక రామ్ నరసయ్య, వలందాస్ ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు మచ్చ శివారెడ్డి, మలిపెద్ది భీమ్ రెడ్డి, మలిపెద్ది రామ్ దయాకర్ రెడ్డి, మచ్చ ప్రభాకర్ రెడ్డి, మొగిలి పాక భాస్కర్, దోమల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట రాజకీయాలలో ఏం జరగబోతుంది..!??

### ఊహించని పరిణామాలు ఉత్కంఠ భరిత పరిస్థితులు

### అనుకున్నది ఒక్కటి... జరుగుతున్నది మరొకటి...!!

### తలలు పట్టుకుంటున్న ఆయా పార్టీల రాజకీయ నేతలు ... అభ్యర్థులు




**యాదగిరిగుట్ట , జనవరి 22 ( వెలుతురు )**
యాదగిరిగుట్ట మున్సిపాలిటీ రాజకీయాలలో ఏం జరగబోతుంది ? అనే ఉత్కంఠత రోజురోజుకు పెరిగిపోతోంది... అనుకున్నది ఒక్కటి అయితే ...జరుగుతున్నది మరొకటి అనే విధంగా ఆయా రాజకీయ పార్టీలలో జరుగుతున్న పరిణామాలు, రోజురోజుకు మారిపోతున్న పరిస్థితులు ఉత్కంఠ భరిత వాతావరణానికి తెర తీస్తున్నాయి.... ఇప్పుడు ఏం జరుగుతుంది..!! రేపు ఏం జరగబోతుంది..!? అనేది అంతుచిక్కని అంశంగా మారుతోంది... దీంతో ఆయా రాజకీయ పార్టీల అధిష్టానం పెద్దలు, ముఖ్యమైన నాయకులు, కౌన్సిలర్లుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఒకింత టెన్షన్ వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు రిజర్వేషన్ రెండో వార్డ్ కు , రెండవ వార్డు రిజర్వేషన్ మూడో వార్డుకు మారడంతో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తీవ్రమైన రాజకీయ కసరత్తును చేయాల్సి వస్తోంది. అదేవిధంగా ఒకటో వార్డు జనరల్ మహిళా కావడంతో అక్కడ కూడా పోటీ తీవ్రంగా ఉంది . నాలుగో వార్డ్ లో రాజకీయంగా తీవ్రమైన ఉత్కంఠ భరిత పరిస్థితులు నెలకొన్నాయి . గతంలో ఆరో వార్డు ఎస్టీ రిజర్వేషన్ ఉండగా ప్రస్తుతం ఆ రిజర్వేషన్ ఐదవ వార్డ్ కు మారింది . ఆరవ వార్డు జనరల్ మహిళకు కేటాయించడంతో అక్కడ కూడా పోటీ పెద్ద ఎత్తున నెలకొంది. ఇక 5వ వార్డులో ఉన్న బీసీ, జనరల్ అభ్యర్థులు ఇతర వార్డులకు వలస పోవాల్సి వస్తుంది . ఈ క్రమంలో 5వ వార్డులో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి ఏ వార్డుకు వెళ్లాలో తెలియక సతమతమవుతూ తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఏడవ వార్డులో ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు తీవ్రంగా పోటీ పడుతుండడం రాజకీయ వేడిని రేకెత్తిస్తోంది. ఇక తొమ్మిదవ వార్డులో తాజా రాజకీయ పరిస్థితులు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ రాజకీయాలలో సరికొత్త చర్చకు దారితీస్తున్నాయి. 8వ వార్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేత 11వ వార్డుకు మారనుండడంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పదవ వార్డులో ఓ కాంగ్రెస్ పార్టీ యువనేత తన సతీమణిని నిలబెట్టేందుకు రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు లోనయ్యారు. అదే వార్డులో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడికి ఈ రిజర్వేషన్ కలిసి రావడంతో ఆయన ఆనందానికి హద్దులు లేకుండా పోయింది కాకపోతే అదే వార్డులో మరో సీనియర్ కాంగ్రెస్ నేత పోటీ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూ ఉండడంతో ఎప్పుడు ఎలాంటి రాజకీయ పరిణామాలు జరుగుతాయోనని అందరూ ఉత్కంఠ భరితంగా ఎదురు చూస్తున్నారు. 11 12 వార్డులలో బీసీ జనరల్ రిజర్వేషన్ ఉండడంతో ఇటు కాంగ్రెస్ అటు బి ఆర్ ఎస్, బి జె పి నేతలలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. 12వ వార్డులో సిపిఐ కి చెందిన ఓ యువనేత చాప కింద నీరులా తన ప్రచారం తాను చేసుకుంటూ ముందుకు సాగుతుండడంతో ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్, బిజెపి పార్టీ శ్రేణుల్లో ఎవరిని బరిలో నిలిపితే బాగుంటుంది అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చలు జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇటు కాంగ్రెస్ అటు బి ఆర్ ఎస్ పార్టీలతోపాటు బిజెపి , సిపిఐ పార్టీల అభ్యర్థులు వేగంగా తమ తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. వీరితోపాటు ఆయా పార్టీలలో టికెట్లు రాక నిరాశ చెందిన వారు రెబెల్స్ గా, స్వతంత్ర అభ్యర్థులుగా తమ సత్తా చాటేందుకు దూసుకు వస్తుండడంతో మొత్తంగా యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో ఏం జరగబోతుంది?? అనే దానిపై పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.



పుట్ట హనుమంత్
( సీనియర్ జర్నలిస్ట్)

## హ్యాట్రిక్ సర్పంచ్ ... ఏం చేయబోతున్నారు..!!?

### మరోసారి మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగే యోచనలో మాజీ హ్యాట్రిక్ సర్పంచ్ కైరంకొండ శ్రీదేవి ??

### సొంత ప్యానల్ తోనా ?? లేక ఏదైనా రాజకీయ పార్టీతో జత కడుతారా ?? అనే అంశంపై కొనసాగుతున్న ఉత్కంఠత



**యాదగిరిగుట్ట , జనవరి 22 ( వెలుతురు)**
యాదగిరిగుట్ట రాజకీయాల్లో సరికొత్త సంచలనం సృష్టించిన మహిళ నేత ఆమె... రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే రాజకీయాలను ఆమె పూర్తిగా చదివేశారు. గతంలో యాదగిరిగుట్ట గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో ఆమె రాజకీయ వ్యూహానికి, ఆమె రాజకీయ ఎత్తుగడలకు ప్రత్యర్థులు తలలు పట్టుకునేవారు... సాదాసీదా గృహిణి గా ఉన్న ఆమె యాదగిరిగుట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ పీఠం మహిళకు రిజర్వ్ కావడంతో ఆమె మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆశీస్సులతో అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చి తన సత్తా చాటారు. ఆమె మరెవరో కాదు... ఆమె 1995 నుండి 2011 వరకు వరుసగా మూడుసార్లు యాదగిరిగుట్ట సర్పంచ్ గా విజయం సాధించి హ్యాట్రిక్ సర్పంచ్ గా యాదగిరిగుట్ట రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కైరం కొండ శ్రీదేవి... రాజకీయ ఎత్తుగడలు వేయడంలో, ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టి తనదైన శైలిలో ప్రతి వ్యూహాలను రూపొందించుకొని ముందుకు సాగడంలో ఆమెది ప్రత్యేకమైన రాజకీయ శైలి అని చెప్పవచ్చు... 1955లో సర్పంచ్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి 1995 వరకు ఏకధాటిగా 40 సంవత్సరాల పాటు వేముల లక్ష్మీ నరసయ్య సర్పంచిగా కొనసాగి ఆయన యాదగిరిగుట్ట రాజకీయాలలో సరికొత్త రికార్డును సృష్టించారు. ఆ తర్వాత యాదగిరిగుట్ట గ్రామపంచాయతీ మహిళలకు రిజర్వేషన్ కావడంతో అప్పట్లో మాజీ మంత్రి సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింలు కైరం కొండ శ్రీదేవిని రంగంలోకి దించారు. అప్పటినుండి ఆమె రాజకీయాలలో వెనుతిరిగి చూడకుండా వరుసగా మూడుసార్లు యాదగిరిగుట్ట సర్పంచిగా విజయం సాధించి హ్యాట్రిక్ విజేతగా రికార్డుల్లోకి ఎక్కారు. ఆ తర్వాత యాదగిరిగుట్ట గ్రామపంచాయతీ ఎస్సీకి రిజర్వేషన్ కావడంతో ఆమె తప్పుకోవాల్సి వచ్చింది . యాదగిరిగుట్ట గ్రామపంచాయతీ మహిళా రిజర్వేషన్ తో పాటు , జనరల్ రిజర్వేషన్ లో కూడా ఆమె తలలు పండిన రాజకీయ నేతలను ఢీ కొట్టి విజయం సాధించి తనదైన సత్తాను చాటారు. ఒకానొక సమయంలో తన రాజకీయ గురువు మోత్కుపల్లి నరసింహులు ను సైతం రాజకీయంగా విభేదించి ముందుకు సాగడం అప్పట్లో సంచలనం కలిగించింది. ఇక ఆమె గత మున్సిపల్ ఎన్నికల్లో నేరుగా కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి పోటీ చేయాలని భావించినా రాజకీయ పరిస్థితులు అనుకూలించక చివరి నిమిషంలో ఆమె బరి నుండి తప్పుకున్నారు. తన సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసుకొని మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. కొన్ని పరిస్థితుల వల్ల అది కూడా సాధ్యం కాకపోవడంతో పోటీ నుండి తప్పుకున్నారు. బిఆర్ఎస్ నుండి గతంలో తనకు చైర్మన్ పదవికి హామీ లభించకపోవడంతో వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం తిరిగి యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో దిగాలా ? వద్దా ? దిగితే ఎటువంటి వ్యూహాన్ని రూపొందించుకోవాలి ? అనే అంశంపై ఆమె తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లోకి దిగితే తనదంటూ బలమైన సొంత ప్యానల్ ను ఏర్పాటు చేసుకొని ఎన్నికల బరిలోకి దిగాలని కైరంకొండ శ్రీదేవి భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మూడుసార్లు వరుసగా యాదగిరిగుట్ట సర్పంచ్ గా పనిచేసిన శ్రీదేవి ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునే వ్యూహంతోనే ముందుకు సాగుతారని ఆమె అనుచర వర్గాల్లో చర్చ జరుగుతుంది. అదే జరిగితే యాదగిరిగుట్ట రాజకీయాల్లో మరింత ఉత్కంఠ భరిత పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది... దీంతో ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే లోపు ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయోనని పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.



పుట్ట హనుమంత్
( సీనియర్ జర్నలిస్ట్)

# జనరల్ వార్తలు

# రక్తదాతలు..ప్రాణదాతలే..

# 26 మంది రక్తదానం ..

- రక్తదాతలను అభినందించిన బిక్నూర్ సిఐ సంపత్ కుమార్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 22**


బిక్నూర్ మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగం ఎంతగా అభివృద్ధి చెందిన రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రానున్న రోజుల్లోనే మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,లంచ్ బాక్స్ లను అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్లు ప్రకాష్,దుర్గా ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్,జిల్లా ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొనడం జరిగింది.

# త్రాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

- అత్యవసర సేవలు, సాక్ష్యాలు, సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1916 కు కాల్ చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ( వెలుతురు) జనవరి 22 :**

తాగునీటి సరఫరా – వేసవి కార్యాచరణ ప్రణాళిక, కంపోస్ట్ షెడ్ వాడకం EGS, నర్సరీ, తోటల పెంపకం మరియు GP ఆస్తుల నిర్వహణ, ఇందిరమ్మ ఇల్లు, పారిశుధ్యం, పన్ను వసూలు (DCB), జజ ఛార్జీల చెల్లింపు ట్రాక్టర్ EMI చెల్లింపు తదితర ఎజెండా అంశాల పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో AC LB , SE MB, EE\T/ DEలు MB\T, DRDO, CEO ZP, DPO, PD హౌసింగ్, DLPOS MPDOS\T, MPOS\T, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు. మండలాలలో ఈ నెలాఖరు లోపల మండల అధికారులు, సర్పంచ్ లతో సమావేశం జరుపుకొని తేది:01-02-2026 నుండి తేది:20-02-2026 వరకు వివిధ గ్రామాల వారీగా స్పెషల్ డ్రైవ్ ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకొవాలనీ గ్రామంలో వార్డుల వారీగా బోర్లు, హాండ్ పంప్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు పైప్ లైన్ లు పూర్తీ స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పని చేయని మోటార్లు, పైప్ లైన్ లీకేజిలు, బ్రేక్ డౌన్ లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని , త్రాగు నీటి ట్యాంక్ లను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అద్దె బోర్లు, ప్రత్యామ్నాయంగా నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. త్రాగు నీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల లో మద్నూర్ 75 శాతం పూర్తి చేసుకుందని, జిల్లాలో మొదటి స్థానం లో ఉందని, మిగతా 25 శాతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. DRDO ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ప్లాంటేషన్, తదితర వాటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మదన్ మోహన్ (లోకల్ బాడీ), ఆర్.డబ్లు.ఎస్. ఎస్.ఇ. రాజేందర్ కుమార్, జడ్.పి. సి.ఇ.ఓ. చందన్ నాయక్, ఆర్.డబ్లు.ఎస్. ఇ.ఇ. లు, తదితరులు పాల్గొన్నారు.

# బజార్హత్నూర్ మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల యందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం..

**బజార్హత్నూర్ వెలుతురు జనవరి 22:**



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా గురువారం బజార్హత్నూర్ మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల యందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు జి.ప్రదీప్ కుమార్ గౌడ్ ఎంవి ఐ, మోథే శ్వేత. ఏ ఎం వి ఐ , కె. సునీల్ , ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయి. రాహవీర్ పథకం గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ (ఒక గంటలోపు) లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరఫున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. ఏ ఎం వి ఐ శ్వేత ,హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం ఎలా చేయాలో ఇది ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణరక్షక ప్రథమ చికిత్స, ఛాతీపై ఒత్తిడి (కుదింపులు) మరియు నోటి ద్వారా గాలి ఊదడం ద్వారా గుండె మరియు మెదడుకు రక్తాన్ని పంపించడం దీని ఉద్దేశ్యం అని తెలిపారు..



# జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- జర్నలిస్టులు కానివారిపై దృష్టి సారిస్తా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి
- టీయూడబ్ల్యూజె (ఐజేయు )డైరీ ఆవిష్కరణ







**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 22:**

జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) డైరీ, జిల్లా అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం నాలుగో స్తంభం లాంటిదని,జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్తలను అందించాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యే విధంగా ఉండాలని సూచించారు. జర్నలిజాన్ని ,వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత,ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా వార్తలు అందించాలన్నారు.

జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు కానివారి పై దృష్టి సారిస్తామన్నారు, జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనిచేసే జర్నలిస్టుల లకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నూతన అక్రిడేషన్లు వచ్చిన వెంటనే తమ పరిధిలో జర్నలిస్టులకు, గుర్తింపుగా వారి వాహనాలకు స్టిక్కర్ ను అందిస్తామని, తెలిపారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు కాని వాళ్ళు ప్రెస్ అని వాహనాలకు, అంటించుకొని తిరుగుతున్నారని, తమ దృష్టికి వచ్చిందని, అక్రిడేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే, వాహనాలకు స్టిక్కర్ ఉండాలని తెలిపారు. జర్నలిస్టులు, సమస్య ఉన్న వార్తను మాత్రమే తమ దృష్టికి తేవాలని తెలిపారు.

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డు ఇవ్వాలని, జర్నలిస్టు భవన్ కు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయేలా చూడాలని,కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ సీతారాములు, ఎస్పిపిఆర్ఓ రాజ గౌడు,జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి,రాష్ట్ర హౌస్ సైట్ కో కన్వీనర్ జి. శ్రీనివాసరావు,సీనియర్ పాత్రికేయులు పోలిశెట్టి బాలకృష్ణ ,నాగేంద్ర చారి, వెంకట్ గౌడు, జిల్లా కోశాధికారి మన్యం, జిల్లా కార్యదర్శి ,కమల్ రెహమాన్ చిన్న రాజు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు పికిలి రాము, తిరుపతయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ప్రచార కార్యదర్శి రవి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ కుమార్ కార్యదర్శి సి ఆంజనేయులు లోకేష్ పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానము

- డా,, పెండెం కృష్ణకుమార్





**రంగారెడ్డిజిల్లావెలుతురు జనవరి 22:**

రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డా,, పెండెం కృష్ణకుమార్ అధ్యక్షతన రక్తదాన శిబిరం, సహారా స్టేట్స్ మనసురాబాద్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు సుమారు 65 మంది రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం మెడికల్ అసోసియేషన్ నుండి రక్తదానాన్ని నిర్వహిస్తుంటామని జిల్లా అధ్యక్షులు డా,, పెండెం కృష్ణ కుమార్ తెలిపారు. కెమిస్టు అంటే సేవ , సేవా దృక్పథంతో కెమిస్టు ముందుకు వచ్చి ప్రజలకు ప్రభుత్వానికి చేయూతగా ఉండి సమాజంలో ఏ కష్టము వచ్చిన ముందుంటామని సెలవు తీసుకోకుండా పనిచేయడం ప్రజా శ్రేయసు కోసం రక్తదానం చేశారు అన్నారు . ఈ కార్యక్రమంలో కెమిస్టు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గోవింద్ సింగ్ విచ్చేసి రక్తదానం చేశారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ రాజు మరియు కోశాధికారి కే. మహేందర్ రెడ్డి, సహారా అధ్యక్షుడు జానీ, పెంటయ్య, శేఖరయ్య, గణేష్, తిరందాసు వేణు, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, పున్నశ్రీనివాస్, బిక్షపతి, కస్తూరి శ్రీనివాస్, సాయి జిల్లా సభ్యులు దిల్సుఖ్నగర్, చైతన్యపురి, ఎల్బీనగర్ ,బాలాపూర్, హయత్ నగర్ మండల్ నుండి కెమిస్ట్ లు విచ్చేసి నుండి విచ్చేసి రక్తదానం చేశారు. విచ్చేసిన అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. రక్తదానం చేసినవారికి క్లాత్ బ్యాగ్, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సహకరించిన అందరికీ మరియు ఐపీఎం సంస్థ వారికి క్లాత్ బ్యాగులు ఇవ్వడం జరిగింది. రక్తదానం అనేది కేవలం దానము కాదు, రోగులకు అవసరమైన రక్తాన్ని ఇవ్వడం అంటే వారి ప్రాణాన్ని కాపాడటమే. ప్రకృతి మనకు ప్రసాదించిన అత్యంత విలువైన రక్తాన్నిదానం చేసి ఓ మనిషికి జీవన దానం చేయడమే లక్ష్యం గా, మానవత్వంతో ఈ రక్తదాన శిబిరంను నిర్వహించడం అయినది.

# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తాం

## - జనసేన కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 22 :**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటామని. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ తెలిపారు ఆయన గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశానికి హాజరై మాట్లాడారు గురువారం నాడుజనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ధన బలంతో కాదు ప్రజా బలంతో గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థుల వివరాలు తెలిపారు కామారెడ్డి జిల్లా క్రీడా అధ్యక్షుడు నర్సా గౌడ్ 8వ వార్డు,9వ వార్డ్ కోల శరత్ కుమార్, శ్రీకాంత్ 46వ వార్డు, దివ్య 14వ వార్డులు గా పోటీ చేయడానికి దరఖాస్తు చేశారు పలు వార్డుల్లో పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థులతో చర్చించారు. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి తెలంగాణపై ప్రత్యేక అభిమానం ఉందని ఆయన అన్నారు కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో తెలంగాణలో జనసేన పార్టీ రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసే పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఆయన జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు మున్సిపల్ ఎన్నికలు ఆరంభం మాత్రమేనని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం, దిశగా గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.

- 25న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి.
- జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు.




**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 22:**

హైదరాబాద్ లో ఈ నెల 25న జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభల సందర్భంగా జరిగే గొప్ప బహిరంగ సభకు మహిళలందరూ గ్రామ గ్రామాన కదలి రావాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామంలో ఐద్వా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాసభల జయప్రదం కోరుతూ ప్రచారంలో భాగంగా రంగురంగుల బెలూన్స్ ఎగరేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే బలమైన మహిళా హక్కుల సారథి 5వ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానున్నదని, ఈ జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు అవలంబించే మహిళా వ్యతిరేక విధానాలను చర్చించి కార్యాచరణ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలపై ప్రతినిత్యం అత్యాచారాలు అసమానతలు కొనసాగుతున్నవని. స్త్రీ ని వ్యాపార వస్తువుగా మార్చి పెట్టుబడి వర్గాలు లాబాలు గడిస్తున్నాయని అన్నారు. అవనిలో సగం అన్నింటిలో సగం అంటూ ప్రచారాలకు మాత్రమే తప్ప మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వాలు చొరవ చూపడం లేదన్నారు.మహిళల హక్కుల రక్షణ కోసం ఐద్వా చేసే పోరాటాల్లో మహిళలు కదిలి రావాలని 25న జరిగే బారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, ఐద్వా గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు యాదాసు శారద, తాళ్లపల్లి హేమలత,గ్రామ నాయకులు నోముల మంగమ్మ, మౌనిక, బొడ్డుపల్లి సంధ్య,ఆకుల ముత్తమ్మ, జంపాల పద్మమ్మ, పులిపలుపుల జయమ్మ,కూనూరు అంజమ్మ, బోనగిరి మౌనిక,గంప పద్మ, గంప యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి మహోత్సవ వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం.


**చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారం గా మారిన "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు.**

**భక్తుల పాలిట మరో బాసర క్షేత్రంలా మారిన శ్రీ మహాశక్తి ఆలయం.**

**వసంత పంచమి పూజ వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ వెలుతురు జనవరి 22:

కరీంనగర్ లోని మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి దివ్య ఆశీస్సులతో వసంత పంచమి మహోత్సవ పూజా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రకరకాలపూల అలంకరణతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో ఉదయం 4 గం.లకు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7:30 నిమి.లకు శ్రీ మహాసరస్వతి దేవి పూజ, అభిషేకం (ఉత్సవ మూర్తికి), కుంకుమార్చన, విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు జరుగనున్నాయి. జ్ఞానాన్ని ప్రసాదించే వేద మాత, తన చల్లని చూపులతో ఆశీర్వదించే శక్తి స్వరూపిణి, అక్షరానికి ఆదిదేవత, ప్రణవ స్వరూపిణి శ్రీ మహాశక్తి శ్రీ మహా సరస్వతి అమ్మవారు. చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా ఇక్కడి "శ్రీ మహా సరస్వతి"



అమ్మవారు నిలిచారు. ప్రతి ఏటా వసంత పంచమి రోజున వేలాదిగా తరలివచ్చే భక్తులతో రాకతో మరో బాసర క్షేత్రంలా శ్రీ మహాశక్తి ఆలయం మారింది. ముఖ్యంగా వసంత పంచమి రోజున దేవాలయంలోని శ్రీ మహాశక్తి అమ్మవారిని పూజించిన వారికి, జ్ఞానం, వివేకం, వాక్చాతుర్యం, సృజనాత్మక శక్తి ,మేదో సామర్థ్యం పెరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.. అందుకే ఇక్కడి చిన్నారుల అక్షరాభ్యాసానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా వసంత పంచమి సందర్భంగా ఎంతోమంది చిన్నారుల అక్షరాభ్యాసానికి రాష్ట్రం నలుమూల నుండి ఇక్కడి శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి మహోత్సవ వేడుకల, పూజా కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దంపతులు పాల్గొననున్నారు. సమస్త హిందూ బంధువులందరూ వసంత పంచమి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ నిర్వాహకులు కోరారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పంచాయతీ భవనాల నిర్మాణం

**- జీపీ బిల్డింగ్ కి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 22:** గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాల్లో పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించడం జరుగుతోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లాండసాంగి గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పక్క గ్రామ పంచాయతీ భవనాలు లేని పంచాయితీలకు నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పొలం బాట కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పంట పొలాలకు వెళ్లే రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని రూ .30 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక గ్రామ పంచాయతీకి రూ. 20 లక్షలతో పంచాయితీ భవనాలు, రూ. 30 లక్షల తో పొలం బాట మొత్తం రూ. 50 లక్షలు మంజూరు చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. అందుచేతనే మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నూతన సర్పంచులు సైతం పనులను త్వరితగతిన జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ వినోద్, గోర్ల పచ్చన్న. కామన్ విట్టల్. అంకత్ కృష్ణ. జక్కుల భోజన్న. దయాకర్. మయూర్ చంద్ర . సత్యం .వార్డు సభ్యులు, పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 22:**
ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కానీ కొందరు రాజకీయ నేతలు ఈ పనులను అడ్డుకోవడం జరుగుతోందని ఆరోపించారు. ఆదిలాబాద్ పట్టణ ప్రజలు, కచ్ కంటి గ్రామస్థులు గత కొన్నేళ్లుగా స్లాటర్ హౌస్ దుర్వాసన తో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో ఇటీవల స్లాటర్ హౌస్ తొలగింపుతో గురువారం ఇందిరమ్మ కాలనీ లో ఎమ్మెల్యే కు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ప్రజలు శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ ప్రజలు ఎదురు చూస్తున్న స్లాటర్ హౌస్ తొలగింపుతో ప్రజలు దుర్వాసనతో పడుతున్న ఇబ్బందులు తొలిగిపోయయాన్నారు. ఈ పశు వదశాలతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కుక్కల బెడద పెరిగిందన్నారు. దుర్వాసన తట్టుకోలేక ఇబ్బందులు పడిన ప్రజలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు తొలగించడం జరిగిందన్నారు. కానీ పశు వదశాల తొలగిస్తే పాయల్ శంకర్ కు, బీజేపీ కి మంచి పేరువస్తోందని దిన్ని అడ్డుకోవడానికి కుట్రలు చేశారని ఆరోపించారు. బీజేపీ నీ ప్రజలు ఆదరించాలని దీంతో పట్టణంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, ధోని జ్యోతి. లాలా మున్నా. దయాకర్ .చారి. రాజేందర్ . సాయి దత్తు .కాలనీవాసులు ఉన్నారు

## జీతాలు ఇక్కడ విధులు ఎక్కడ?

**- అందుబాటులో ఉండని అధికారులు**



**గుండాల జనవరి 22 (వెలుతురు):** గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు కొందరు జీతాలు గుండాల మండలం పేరు మీద తీసుకుంటున్నారు కానీ వీళ్లు ఎక్కడ కనిపించారాని ప్రజలు అనుకుంటున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో అధికారులు ఉండరు కానీ జీతాలు తీసుకుంటున్నారు. అధికారుల పేర్లు ఉంటాయి ఫోన్ నెంబర్ ఉంటాయి విధులకు హాజరుకారు వీరికి రాజకీయ నాయకులు అండ దండ సంబంధిత అధికారులు అండదండలు ఉన్నందున డ్యూటీలు చేయడం లేదు దాదాపుగా సంవత్సరం ఇదే విధులు ఎప్పుడు చూసినా గోడమీద డోర్ల మీద అవే స్లిప్పులు ఉంటాయి వీళ్ళ మాత్రం డ్యూటీకి రారు జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు ఏం చేస్తున్నారు వీళ్ళ మీద పర్యవేక్షణ లేదా మరి వీళు ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ను గుండాల మండల ప్రజలు వేడుకుంటున్నారు. గుండాల మండలంలో అందుబాటులో ఉందని వివిధ ప్రభుత్వ ఉద్యోగులు ఆరకూర సేవలపై మండిపడుతున్న పట్టించుకోని జిల్లా అధికారులు పాలకులు విధులలో సమయపాలన పాటించక వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ఉంది అధికారులు అందుబాటులో లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విధులకు దుమ్మా కొడుతున్న వారిపై అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నల్లగొండ జిల్లా గీతా పనివారల సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**మునుగోడు జనవరి–22 వెలుతురు:**




మునుగోడు మండలంలో సీపీఐ కార్యాలయంలో గీతా పనివారల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేసియా మొత్తాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి గ్రామంలో గీతా సొసైటీలు, టీఎఫ్‌టీలకు తాటి ఈతవనాలు పెంచుకునేందుకు జీఓ 560 ప్రకారం 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూస్వాములు తాటి ఈత చెట్లను నరికివేస్తూ గీత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల జీవన రక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని,గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కిట్లు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో గీత కార్మికులు తాటి చెట్లపై నుంచి పడి మృతి చెందుతుండటంతో వారి కుటుంబాలు అనాధలవుతున్నాయని, అటువంటి కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సురిగి చలపతి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,జిల్లా ఉపాధ్యక్షులు బి. లాలయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్,గోపగోని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ తో కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం

- **మతం పేరుతో కుట్రలు చేయాలనుకుంటున్నారు**
- **అభివృద్ధితో కరీంనగర్ రూపురేఖలు మార్చాలనే తపన మాది**
- **మేయర్ పీఠాన్ని అప్పగిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం**
- **గెలిచే చోట బీజేపీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తాం**
- **సర్వేల ఆధారంగానే అభ్యర్థులకు టిక్కెట్లు**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**
- **సంజయ్ సమక్షంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతల చేరిక**





**కరీంనగర్ వెలుతురు జనవరి 22:**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మజ్లిస్ లో ఒక వర్గం నేతలతో కాంగ్రెస్, మరో వర్గంతో బీఆర్ఎస్ నేతలు ఒప్పందం కుదుర్చుకుని మతం పేరుతో కుట్రలు చేయాలనుకుంటున్నాయని ఆరోపించారు. తాము మాత్రం అభివృద్ధి మంత్రంతోనే ప్రజల్లోకి వెళుతున్నామని స్పష్టం చేశారు. కేంద్ర నిధులతోనే కరీంనగర్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, బీజేపీని గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ రూపురేఖలు మారుస్తానని చెప్పారు. పొరపాటున ఇతర పార్టీలకు ఓట్లేస్తే అభివృద్ధి పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గురువారం రోజున సాయంత్రం క46వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నేత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలతోపాటు బీఆర్ఎస్ కు సంబంధించి 10వ డివిజన్ కు చెందిన సాగాని కొమరయ్య సార్, 30వ డివిజన్ కు చెందిన నక్క రాజేశ్వరరావు, 48వ డివిజన్ కు చెందిన కర్రి అనిల్ కుమార్, 4వ డివిజన్ కు చెందిన దుర్శేడు మురళి, 47వ డివిజన్ కు చెందిన శ్రీరాం నరేందర్ లు తమ వందలాది మంది అనుచరులతో వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. కరీంనగర్ ఎంపీ కార్యాయలంలో కొద్దిసేపటి క్రితం జరిగిన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తూ కాషాయ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఓదెలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలను, కరీంనగర్ ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే... నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం ఇచ్చిన నిధులతో కరీంనగర్ లో జరిగిన అభివృద్ధిని చూసి, బీజేపీ సిద్ధాంతాలు నచ్చి బీజేపీలో చేరుతున్న నాయకులకు స్వాగతం. కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే కేంద్ర నిధులే ప్రధాన కారణం. అభివృద్దే లక్ష్యంగా, అభివృద్దే మంత్రంగా బీజేపీ ఎన్నికల్లోకి వెళుతున్నాం. బీజేపీ అభ్యర్థులను గెలిపించి కరీంనగర్ మేయర్ స్థానాన్ని బీజేపీకి అప్పగిస్తే అత్యధిక నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తాం. లేకుంటే అభివృద్ధి పనులు ఆగే ప్రమాదముంది.పనులు ఆగొద్దంటే కేంద్ర నిధులే శరణ్యం. కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే తపన మాలో ఉంది. సర్వే ఆధారంగా టిక్కెట్లు ఇస్తాం. బీజేపీ కార్యకర్తలు గెలిచే అవకాశాలు ఉన్న చోట వాళ్లకే టిక్కెట్లు ఇస్తాం... అక్కడ గెలిచే అవకాశం. కార్యకర్తలు గెలిచే అవకాశం లేనిచోట సర్వే నిర్వహించి ఇతరులకు టిక్కెట్లు ఇస్తాం. అందుకోసం త్రిసభ్య కమిటీ వేశాం. వాళ్లే ఎవరికి టిక్కెట్ ఇవ్వాలో నిర్ణయం తీసుకుంటారు. మేం అభివృద్ధితో వస్తున్నాం.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో కలిసి మతతత్వంతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందాలనుకుంటున్నాయి. వాస్తవాలు గుర్తించాలి. పార్టీలో చేరిన నేతలంతా కష్టపడి పనిచేయండి. ప్రజల మన్ననలు పొందండి. కరీంనగర్ రూపురేఖలను మార్చాలనే తపనతో ఉన్నాం. ప్లాన్ రడీగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ కలిసి లోపాయికారీ ఒప్పందంతో మతం పేరుతో బీజేపీని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారు. ఎవరు వచ్చినా బీజేపీ గెలుపు ఆప తరం కాదు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం.

## తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలురకు) విద్యార్థులకు రోడ్ ట్రాఫిక్ రూల్స్ రహదారి భద్రత నియమాల పై అవగాహన..






**ఇచ్చోడ వెలుతురు జనవరి 22:**
రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా గురువారం రోజున ఆదిలాబాద్ జిల్లా,ఇచ్చోడ మండలం, నర్సాపూర్ గ్రామం మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ (బాలురకు) విద్యార్థులకు రోడ్ ట్రాఫిక్ రూల్స్ మరియు రహదారి భద్రత నియమాల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది.రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం,మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయి. చిన్న వయస్సులోనే విద్యార్థులకు అవగాహన కల్పించి, వారి తల్లిదండ్రులకు మరియు ఇరుగుపొరుగు వారికి రోడ్డు భద్రతా నిబంధనలను పాటించమని చెప్పేందుకు వీలుగా వారికి అవగాహన కల్పించడం జరిగింది.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల బారిన పడి వందలాది మంది ప్రాణాలు కోల్పుతున్నారు చాల కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయి ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్త గా వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించ వచ్చని తెలపినారు . రోడ్డు భద్రత అనేది ప్రతి క్షణం, ప్రతి నిమిషం, ప్రతి రోజు అవసరమని వాటిని నిర్లక్ష్యం చేస్తే మనతో పాటు ఎదుటివారి ప్రాణాలు కూడా తీసిన వారం అవుతామన్నారు. వేగాన్ని నియంత్రించుకుంటూ ప్రయాణాలు చేసినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలమన్నారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించండి..ఎందుకంటే ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ అత్యంత రక్షణ కవచంగా ఉంటుంది..రోడ్డు ప్రమాదాలలో 85%శాతం మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్నవారు హెల్మెట్ లేని కారణంగానే తలకు తీవ్ర గాయాలై ఎక్కువగా మృత్యువాత పడుతున్నారని ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. అలా జరగడానికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమే.. ఏ ఎం వి శ్వేత, ఈ కార్యక్రమం లో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్ , నందాసింగ్ ఠాగూర్ ప్రిన్సిపాల్ , పాఠశాల కాలేజీ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపాలిటీలో మన్సూర్ పూర్ 8వార్డ్ బరిలో కర్నాని రంజిత్



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 22 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ,ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి ఆశీస్సులతో నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని మన్సూర్ పూర్ 8 వార్డు బారిలో ఉంటున్నానని, నా వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని కర్నాని రంజిత్ అన్నారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే ఎంపీ, ఎమ్మెల్యే ఆశీస్సులతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 8 వ వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మి, సన్న బియ్యం, 500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల విద్యుత్ అందుతున్నాయన్నారు.నాకు ఏ పదవి లేకుండా ప్రజా సమస్యల పైన అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి సేవకుడిగా పని చేస్తానన్నారు. 8వ వార్డు కౌన్సిలర్ గా నిండు మనసుతో ఆశీర్వదిస్తే . ప్రజల కష్టసుఖాలను అందుబాటులో ఉంటూ, కనీస సౌకర్యాలను కల్పించేందుకు కాకుండా, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కర్నాని రంజిత్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## పగటిపూట తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన నేరస్తుడు అరెస్ట్

**- 9రూ.11 లక్షల విలువైన 7 తులాల బంగారం స్వాధీనం...**




**జహీరాబాద్ వెలుతురు, జనవరి 22:**
జల్సాలకు అలవాటు పడి పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని జహీరాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.11 లక్షల విలువైన 7 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ సైద నాయక్ పట్టణ సీఐ శివ లింగం, పట్టణ ఎస్ఐ కె.వినయ్ కుమార్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం మధ్యాహ్నం జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్గోల్ ఎక్స్ రోడ్డు, మేహిఫిల్ హోటల్ సమీపంలో పట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను చూసి ఓ యువకుడు అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. అనుమానం కలిగిన పోలీసులు అతడిని వెంటనే పట్టుకుని విచారించారు. విచారణలో అతడి పేరు మహ్మద్ ఇర్ఫాన్ ఏ పటాన్, తండ్రి మహ్మద్ ఖాజా, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి కూలిపని, నివాసం రామనగర్, జహీరాబాద్‌గా గుర్తించారు. నిందితుడు జహీరాబాద్ పట్టణ పరిధిలోని పలు కాలనీల్లో పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. ఇప్పటివరకు మూడు కేసులకు సంబంధించిన దొంగతనాల్లో పాల్పడినట్లు నేరస్తుడు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి వివిధ కేసులకు సంబంధించిన 7 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం, సిగరెట్, గుట్కా వంటి చెడు అలవాట్లకు డబ్బు అవసరం కావడంతోనే ఈ దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ వివరించారు. నిందితుడిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి జుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ సైద నాయక్ తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పట్టణ సీఐ శివ లింగం, పట్టణ ఎస్ఐ కె.వినయ్ కుమార్, ఐడి పార్టీ పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## మునుగోడు మండల ఫంక్షన్ హాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మునుగోడు జనవరి 22 వెలుతురు:**
మునుగోడు మండల ఫంక్షన్ హాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎం.డి. రఫీక్,ఉపాధ్య క్షుడిగా చిలువేరు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా మొగుదాల నాగరాజు,సంయుక్త కార్యదర్శిగా కొరుపోలు శ్రవణ్,కోశాధికారిగా సిలువేరు శంకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ ముత్యాలు, మిరియాల శ్రీను,వట్టిపల్లి శ్రీను,వెంకన్న,మహేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 25ఏళ్ల తర్వాత కలిసిన స్నేహబంధం**



**వెలుతురు, కల్వకుర్తి జనవరి 22 :**
ఆకుతోటపల్లి జిల్లా పరిషత్ పాఠ శాలలో 1999–2000 సంవత్స రంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ లోని బిఎన్ రెడ్డి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న వి ద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భం గా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. చదివిన బడి, నాడు గురువుల ను నేర్పిన క్రమ శిక్షణ, చదువుతో ఈరో జు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపా రు. వారు చదువు కున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. కార్యక్రమానికి ముందు మృతి చెందిన స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు.

# జనసేనపై దుష్టశక్తుల దృష్టి

**- అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన**



**అమరావతి, జనవరి22(వెలుతురు):** జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు పవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు**

**- నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం**



**హైదరాబాద్, జనవరి22( వెలుతురు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# విశాఖ ఉత్సవ్ కు భారీ ఏర్పాట్లు




**విశాఖపట్టణం, జనవరి22( వెలుతురు):** ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ ఏడాది విశాఖ ఉత్సవ్ ను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. సాగరం నుంచి శిఖరం వరకు అనే ప్రత్యేక థీమ్‌తో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈసారి ఉత్సవాలను కేవలం విశాఖ నగరానికే పరిమితం చేయకుండా, అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కూడా విస్తరించడం విశేషం. మూడు జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 ప్రధాన వేదికలపై 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో ప్రారంభ వేడుకలు ఘనంగా మొదలై, ఫిబ్రవరి 1న అనకాపల్లిలో ముగింపు వేడుకలతో ఈ సంబరాలు ముగుస్తాయి. తీరప్రాంత పర్యాటకం నుంచి మన్యం ప్రాంతపు గిరిజన సంస్కృతి వరకు ప్రతి అంశాన్ని ఈ వేదికలపై ప్రదర్శించనున్నారు. ఈ మెగా ఈవెంట్ ద్వారా సుమారు రూ. 500 కోట్ల మేర ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, అలాగే సుమారు 3000 మంది స్థానిక కళాకారులు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆర్కే బీచ్‌తో పాటు రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లలో డ్రోన్ షోలు, బీచ్ స్పోర్ట్స్, ఫ్లవర్ షో, మిస్ వైజాగ్ వంటి పోటీలు సందర్శకులను కనువిందు చేయనున్నాయి. అరకు, లంబసింగి వంటి ప్రాంతాలలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫ్లవర్ షో , మిస్ వైజాగ్, మిస్టర్ వైజాగ్,వైజాగ్ కల్చర్ టాలెంట్స్, రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, ఫుడ్ కోర్టులు, షాపింగ్ స్టాళ్లు. డ్రోన్ షో, బీచ్ గేమ్స్, బీచ్ రెస్టారెంట్, అడ్వంచర్ స్పోర్ట్స్, బోటు రేసింగ్, స్పీడ్ బోటింగ్, కయాకింగ్, పారామోటరింగ్, కార్నివాల్ వాక్, టెంపుల్ రెప్లిక, వంటల పోటీలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.అటవీ ప్రాంతంలో సైక్లింగ్ పోటీలు, ఫ్లోరీకల్చర్, అమ్యూజ్మెంట్ రైడ్స్, ఫుడ్ కోర్టులు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ స్టాల్స్, కాఫీ ఫెస్టివల్, టాలీవుడ్ నటుల ప్రదర్శనలు, అరకు వ్యాలీ రైడ్స్, కార్నివాల్ వాక్, ట్రైబల్ పెర్ఫామెన్స్, అనంతగిరి, గాలికొండ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ పారాగ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటరింగ్ వంటివి ఎర్పాటు చేస్తున్నారు.స్థానిక వంటకాలు , చేనేత వస్త్రాలు, ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల ప్రదర్శనకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. పర్యాటకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు.

# 3 జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టులు

**హైదరాబాద్, జనవరి22( వెలుతురు):** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాలల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ అటవీ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు




ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో 6 అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్‌లల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతిలో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి కేంద్రాలు, పచ్చని మైదానాలు ఏర్పాటు చేయనున్నారు.ఆదిలాబాద్, మంచిర్యాల, మేడ్చల్- మల్కాజ్‌గిర్ జిల్లాలో ఈ 6 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మావళా, యాపల్‌గూడ?ఎఎ పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక మంచిర్యాల జిల్లాలో ఇందారం (క్యాతనపల్లి మండలం), చెన్నూర్‌లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ ?మల్కాజ్‌గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో.. 14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున.. రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1), కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

# మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

**మహబూబ్ నగర్ జనవరి22( వెలుతురు):** కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి త్వరలోనే పర్యావరణ అనుమతులు లభించే అవకాశం ఉంది. రూ.4,885 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సాగు నీరు అందించనున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకానికి పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం ఉంది. దీనికోసం రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి హైదరాబాద్‌లో సోమవారం సమావేశమైంది. గతంలో జరిగిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలను పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కోస్గి, నారాయణపేట, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, కొడంగల్, ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, మద్దూర్, దామరగిద్ద




మండలాల్లోని భూములకు సాగు నీరందుతుంది. భూసేకరణలో భాగంగా ఎకరాకు గరిష్ఠంగా రూ. 20 లక్షల పరిహారం చెల్లించనున్నట్లు ఇంజినీర్లు ాఇఎంకు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 4,425 చెట్లను తొలగించాల్సి ఉంది. అలా తొలగించిన చెట్ల స్థానంలో కాలువలు, చెరువుకట్టలపై పదింతల చెట్లను పెంచుతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఎత్తిపోతల పథకం కోసం రూ. 4,885 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంతో నిర్మిస్తున్న ఈ పథకంలో 209 మెగావాట్ల సామర్థ్యం గల పంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పంపుహౌస్‌లు, ప్రెజర్ మెయిన్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచి, పనులు అప్పగించింది. పర్యావరణ అనుమతులు మంజూరై, భూసేకరణ పూర్తయితే.. ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతాయి.డిసెంబర్ 8న కాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖలు ఈ ప్రాజెక్టు పరిధిలోని రెండు ప్రాంతాల్లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సభలు నిర్వహించాయి. ఆ నివేదికల ఆధారంగానే ాఇఎం సమావేశం జరిగింది. ఇంజినీర్ల అంచనా ప్రకారం, కొద్దిరోజుల్లోనే పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశాలున్నాయి. ఆ వెంటనే భూసేకరణ జరిపి.. పనులు వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# మేడారం టిక్కెట్స్ ఫిక్స్...

**వరంగల్, జనవరి22( వెలుతురు):** మేడారం సమ్మక్క?సారక్క జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి వెళ్లే టిక్కెట్ చార్జీలను ఖరారు చేసింది. హైదరాబాద్ నుంచి రూ.600 నుంచి రూ.1,110 వరకు.. వరంగల్ నుంచి రూ.250 నుంచి రూ.500 వరకు చార్జీలు నిర్ణయించింది. అలాగే భూపాలపల్లి, ఖమ్మం, గోదావరిఖని, కొత్తగూడెం వంటి ప్రాంతాల నుంచి కూడా ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని ఆర్టీసీ స్పష్టం చేసింది.మేడారం సమ్మక్క?సారక్క జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని తగ్గించడంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఇప్పటికే వివిధ ప్రాంతాల వేల సంఖ్యలో బస్సులను మేడారానికి తరలించగా.. తాజాగా దీనికి అనుగుణంగా వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి వెళ్లే బస్సుల టిక్కెట్ చార్జీలను ఖరారు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, భూపాలపల్లి, ఏటూరునాగారం, ఖమ్మం, గోదావరిఖని, కొత్తగూడెం వంటి ప్రాంతాల నుంచి మేడారానికి ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్సుల రకాన్ని బట్టి చార్జీలు నిర్ణయించారు. హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారికి సూపర్ లగ్జరీ, రాజధాని, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, సాధారణ, గరుడ ప్లస్ బస్సులు నడపనున్నారు. వీటికి టిక్కెట్ ధరలు రూ.600 నుంచి రూ.1,110 వరకు ఉంటాయి.అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది భక్తులు మేడారానికి వెళ్తుండటంతో అక్కడి నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్, హన్మకొండ నుంచి టిక్కెట్ చార్జీ రూ.250 నుంచి రూ.500 వరకు నిర్ణయించారు. భూపాలపల్లి నుంచి రూ.230 నుంచి రూ.300 వరకు, మహబూబాబాద్ నుంచి రూ.360 నుంచి రూ.410 వరకు చార్జీలు ఉంటాయి. ఖమ్మం నుంచి రూ.480, గోదావరిఖని నుంచి రూ.400, కొత్తగూడెం నుంచి రూ.350 చార్జీగా నిర్ణయించారు. కరీంనగర్ నుంచి మేడారానికి వెళ్లే బస్సుకు రూ.390గా నిర్ణయించారు.ముఖ్యంగా 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత




ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని తెలంగాణ ఆర్టీసీ స్పష్టం చేసింది. భక్తుల సౌకర్యార్థం అదనపు బస్సులు, ప్రత్యేక సిబ్బంది, భద్రతా చర్యలు కూడా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులు ముందస్తుగా ప్రణాళిక చేసుకొని ప్రయాణించాలని సూచించారు.

## మహిళల శక్తితో మేడారం

సమ్మక్క సారక్క దేవతల జాతరకు వేళయింది..ఈసారి జాతర చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా చిత్ర విచిత్రాలు ఆశ్చర్య పరుస్తున్నాయి.. ఈసారి జాతర పూర్తిగా నారీమణుల పెత్తనంలోనే సాగనుంది.. పూర్తిగా మహిళల చేత ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు.. మంత్రి సీతక్క వినూత్న ఆలోచనతో పూర్తిగా అతివల చేత అమ్మల జాతర జరిపించేందుకు సిద్ధమయ్యారు.. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, 11 మంది డైరెక్టర్లు 1 ఎక్స్ అఫీషియ సభ్యులతో కలిసి మొత్తం 14 మందితో మేడారం ఉత్సవ కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు..ఓరుగల్లు పేరు చెప్పగానే రాని రుద్రమదేవి పౌరుషం గుర్తుకొస్తుంది.. నారీమణుల నవశఖానికి ఓరుగల్లు ఆడబిడ్డల పౌరుషాన్ని చిహ్నంగా భావిస్తారు.. సమ్మక్క సారక్క దేవతలను వీరవనితలుగా.. ధీరత్వానికి.. పౌరుషానికి.. ప్రతీకలుగా కొలుస్తారు.. పాలకుల ప్రయోగంతో ఓరుగల్లు స్త్రీ శక్తికి చిహ్నంగా నిలుస్తుంది.. ఇప్పటికే వరంగల్ ఉమ్మడి జిల్లా అంతా అతివల పాలనలోనే కొనసాగుతుంది.. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఇద్దరు మహిళా మంత్రులు ఉండగా ఆ ఇద్దరు కొండా సురేఖ, సీతక్క వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందినవారే కావడం విశేషం?వీళ్ళిద్దరు మాత్రమే కాదు.. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు గా డాక్టర్ కడియం కావ్య, వరంగల్ మేయర్ గా గుండు సుధారాణి ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నారు.. వరంగల్ కలెక్టర్ గా సత్యశారదాదేవి, హనుమకొండ కలెక్టర్ గా స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా చాహత్ వాజ్ పాయ్, వరంగల్ సెంట్రల్ జోన్ పోలీస్ కమిషనర్ గా సరిత స్త్రీ శక్తిని చాటుతున్నారు.తాజాగా నవశకానికి నాంది పలికిన మంత్రి సీతక్క మేడారం జాతరలో ఓ వినూత్న ప్రయత్నం చేశారు.. మేడారం జాతర ఉత్సవ కమిటీ పగ్గాలు మహిళలకే కట్ట బెట్టారు.. చైర్ పర్సన్ గా ఇరుప స్వరూపతో పాటు మరో 12 మంది మహిళా డైరెక్టర్లు, ఒకరు ఎక్స్ అఫీషియా సభ్యుడి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అతివల బాధ్యతల స్వీకరణ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.. ధీరత్వానికి ప్రతీకగా కొలబడే సమ్మక్క సారక్క దేవతలే నారీమణులకు స్ఫూర్తి అంటున్న మంత్రి సీతక్క. ఈసారి పూర్తిగా మహిళల చేతుల మీదుగా జాతర బాధ్యతలు నిర్వహించడం ఓ వరంగా భావిస్తున్నారు.. సమ్మక్క సారక్క దేవతల స్ఫూర్తితో జాతర నిర్వహణలో స్త్రీ శక్తిని చాటుతామన్నారు..రాష్ట్రంలో ఎక్కడా.. ఎప్పుడు కని విని ఎరుగని విధంగా పూర్తిగా మహిళలకే పరిపాలన పగ్గాలు అప్పచెప్పి..ఇంత పెద్ద జాతర నిర్వహణ వారి భుజస్కందాలపై పెట్టడం చర్చగా మారింది.. శ్రీ శక్తిని నిరూపించుకునే గొప్ప అవకాశం లభించిందని తమకు లభించిందనీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ చైర్ పర్సన్ తో సహా డైరెక్టర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..మేడారం జాతర చరిత్రలో ఇప్పటికే అనేక అద్భుతాలు అబ్బుర పరుస్తుండగా.. తాజాగా నారీమణుల చేతికి పరిపాలన పగ్గాలు అప్ప చెప్పడం మరింత చర్చగా మారింది.. ఇంతపెద్ద జాతర నిర్వహణ బాధ్యతలు వారి భుజాలపై వేసుకున్న అతివలు సమ్మక్క సారక్క స్ఫూర్తితో సక్సెస్ చేస్తారని ఆశిద్దాం.

## సూర్యాపేటలో తొలిసారి బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్



**సూర్యాపేట జనవరి22( వెలుతురు):**
సూర్యాపేట జిల్లా పోలీసులు తొలిసారి బాధితుల ఇంటి వద్ద తొలి ఎఫ్ఐఆర్ ను నమోదు చేసారు. నడిగూడెం పోలీసులు ఇంటి వద్దే ఎకఫ్ఐఆర్ నమోదు చేసారు. బాధితుల ఫిర్యాదుపై ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం కార్యాచరణ అమలు చేయడంలో భాగంగా నడిగూడెం పోలీసులు జిల్లాలో మొదటి కేసు నమోదు చేసినారని ఎస్పీ నరసింహ తెలిపారు. నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామానికి చెందిన వికాళాంగురాలు భూమా రమాదేవిని భర్త వేధిస్తున్నాడు, కొడుతున్నాడు అని డయల్ 100 కు ఫోన్ చేయగా సంచారం అందుకున్న నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి బాధితురాలి ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని బాదితురాలికి అందించారని అన్నారు. ఎఫ్ఐఆర్ ఎట్ డోర్ స్టెప్× కార్యక్రమం ద్వారా మహిళలపై, పిల్లలపై, వృద్దులపై దాడులు, దొంగతనాల, భౌతిక దాడులు, బాల్య వివాహాలు, వేదింపులు వట్టి సందర్భాల్లో బాధితులకు భరోసాగా ఉంటుంది, ఇంటికి వెళ్లి కేసు నమోదు చేయడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. మొదటి కేసు నమోదు చేసిన నడిగూడెం పోలీసులను ఈ సందర్భంగా అభినందించారు.

## రేవంత్ స్ట్రాటజీనా... గులాబీ వాగ్ధాటా...



**హైదరాబాద్, జనవరి22( వెలుతురు):**
ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత నాటి టీఆర్ఎస్ పటిష్ఠతకు అప్పటి సీఎం కేసీఆర్ చాలా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ముఖ్యంగా తమ పార్టీ ఏర్పడిందే టీడీపీ నుంచి కాబట్టి, టీడీపీ ఉనికి లేకుండా చూసుకున్నారు. నయానో, భయానో టీడీపీ నేతలను తమ పార్టీలో చేర్చుకుని పదవులు కట్టబెట్టారు. టీడీపీని తెరమరుగు చేయడం ద్వారా.. టీఆర్ఎస్ పదేళ్లపాటు అధికారంలో ఉండేలా చూసుకోగలిగారు. అయితే.. రాజకీయాలు మారుతూ వచ్చాయి.ప్రస్తుతం కాంగ్రెస్ సీఎంగా రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నారు.రేవంత్ రెడ్డికి .. కేసీఆర్ స్ట్రాటజీలపై పక్కాగ అవగాహన ఉంది. 2029 ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావాలంటే.. బీఆర్ఎస్ సమస్యల్లో కొట్టుమిట్టాడాల్సిన అవసరముంది. అంటే ఆ పార్టీని దెబ్బతీయగలాలి. అందులో ఇప్పటికే కొంతవరకూ సక్సెస్యారు కూడా. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ సహా పలు కేసులు కత్తుల్లా బీఆర్ఎస్ నేతల మెడలపై వేలాడుతున్నాయి. అయితే ఇది చాలదు .. ఇంకా చాలా చేయాలన్నది రేవంత్ స్ట్రాటజీగా కనిపిస్తోంది.అందులో ముఖ్యమైంది బీఆర్ఎస్ ను బలహీన పరచడం. దానికి గతంలో బలంగా ఉండి ఇప్పుడు .. నిస్తేజంగా మారిన పార్టీలను తిరిగి చిగురింపజేయడం.. అందులో భాగంగా ఇప్పటికే కమ్యూనిస్టులకు( ప్రాధాన్యమిస్తున్నారు. ఆయా పార్టీలతో కలిసి సభల్లో పాల్గొంటున్నారు కూడా. ఇప్పుడు రాష్ట్రంలో ఉనికే కనుమరుగైన టీడీపీని కూడా కాస్త చిగురింప చేస్తే.. బీఆర్ఎస్ లోని కొందరు నేతలు? అటువైపు వెళ్లే అవకాశముంటుంది. ఆమేరకు వారి బలం కాస్త తగ్గితే.. అది వచ్చే ఎన్నికల్లో తమకు మేలు చేస్తుందన్నది రేవంత్ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.ఆ స్ట్రాటజీలో భాగంగానే బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చేయాలని సీఎం హోదాలో ఉండి సీఎం రేవంత్ రెడ్డి.. టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు కనిపిస్తోంది. దీన్ని బీఆర్ఎస్ కూడా గట్టిగానే ఎదుర్కొంటోంది. రేవంత్ రెడ్డి ఇప్పటికే అమరావతి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారంటూ ఎదురుదాడి చేస్తోంది. ఇదే సందర్భంగా మళ్లీ తెలంగాణ సెంటిమెంట్, ఉద్యమ పార్టీ అంటూ పాత అంశాల్ని ప్రస్తావిస్తోంది. మరి.. రేవంత్ స్ట్రాటజీ వర్కవుట్ అవుతుందా..? బీఆర్ఎస్ వాగ్ధాటి గెలుస్తుందా..? వేచి చూడాల్సిందే?!

## అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు

**విజయవాడ, జనవరి22( వెలుతురు):**



ఏపీ రాజధాని గా అమరావతి ని ప్రకటించి పదేళ్లు దాటిపోయింది. ఇంతవరకూ ఇండిపెండెన్స్ డే గానీ రిపబ్లిక్ డే కానీ ఇక్కడ జరుపలేదు. రెండోసారి కూటమి అధికారం లోకి వచ్చాక అమరావతి లో ఆగస్టు 15, జనవరి 26 వంటి వేడుకలను జరుపాలని ట్రై చేసినా అక్కడ రోడ్లు, సరైన గ్రౌండ్ ఏర్పడక పోవడం తో సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ యాంగిల్ లో కూడా ఆలోచించి ఇంతవరకూ అలాంటి నిర్ణయం తీసుకోలేదు ప్రభుత్వం. అయితే ఇప్పుడు ఆ సమస్య చాలా వరకూ తీరిపోవడం తో సీడ్ యాక్సిస్ రోడ్డు ను సమీపంలో రిపబ్లిక్ డే కోసం ఒక గ్రౌండ్ ని రెడీ చేశారు.అమరావతి లో క్రొత్తగా నిర్మించిన ఎంఎల ఏ ఫ్లాట్స్,, ఓటం అపార్ట్మెంట్ ల మధ్యలో సీడ్ యాక్సిస్ రోడ్డు నుండి ఏపీ హై కోర్ట్ కు వెళ్లే రోడ్డు లో 22 ఎకరాల గ్రౌండ్ ని రిపబ్లిక్ డే పెరేడ్ కోసం ఎంపిక చేశారు. గత కొన్ని రోజులుగా అ గ్రౌండ్ ని చదును చేసి టెంట్స్ వేసి పెరేడ్ కి అనుకూలంగా బాట వేసారు. ఇప్పటికే ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం పోలీసులు, స్కౌట్స్, ఎన్‌సీసీ కేడెట్స్ రిపబ్లిక్ డే డ్రిల్ రిహార్సల్ చేస్తున్నారు. జనవరి 26 వ తేదీన రాష్ట్రాన్ని ఉద్దేశించి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించే వేదిక కూడా రెడీ అయిపోయింది.రిపబ్లిక్ డే అంటే గుర్తు వచ్చేది వివిధ ప్రభుత్వ శాఖలను చెందిన శకటాలు. ఈసారి దాదాపు 30 శకటాలు ఏపీ రిపబ్లిక్ డే లో పాల్గొన బోతున్నాయి. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు " స్వర్ణ ఆంధ్ర మిషన్ 2047 " కోసం ప్రవేశ పెట్టిన 10 సూత్రాలను ప్రతిబింబించేలా ఈ శకటాలు తయారీ ని పర్యవేక్షిస్తోంది ఏపీ సమాచార శాఖ. పేదరిక నిర్మూలన,ఉద్యోగ కల్పనడ నైపుణ్య అభివృద్ధి, నీటి భద్రత, అగ్రికల్చర్ ల అగ్రిటెక్ వంటి 10 అంశాలతో శకటాలు ఈ రిపబ్లిక్ డే కి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. 26.01.26 తేదీ నుండి రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి కార్యక్రమాలు అన్నీ ఇకపై అమరావతి లోనే జరుగబోతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. దీనితో ఇన్నాళ్లు ఇలాంటి వేడుకలకు వేదిక అయిన విజయవాడ లోని ఇందిరాగాంధీ స్టేడియం ఇకపై ఆ రకం కళను కోల్పోనుందిఅయితే ఏపీ రాజధాని అమరావతి లోనే ఇకపై రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి వేడుకలు జరుగుతుండడం తమకు ఎంతో గర్వకారణం గా ఉందని అమరావతి రైతులు చెబుతున్నారు. ఈ రిపబ్లిక్ వేడుకల నేపథ్యంలో అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్డు లో భద్రతను పెంచారు.

# వరంగల్‌లో ఉమెన్ కమాండో ఫోర్స్ రుద్రమ

**వరంగల్, జనవరి22( వెలుతురు):**
వరంగల్‌లో మహిళా శక్తికి ప్రతీకగా 'రుద్రమ' కమాండో బృందం సిద్ధమైంది. తెలంగాణలోనే తొలిసారిగా రూపుదిద్దుకున్న ఈ ప్రత్యేక దళం, కఠిన శిక్షణతో శత్రువుల గుండెల్లో నిద్రపోయేలా తయారైంది. ఉన్నత విద్యావంతులు, క్రీడాకారులతో కూడిన ఈ బృందం.. ఆయుధ శిక్షణతో పాటు ఆత్మరక్షణలోనూ రాణిస్తోంది. అల్లర్లు, బందోబస్తు, కూంబింగ్ ఆపరేషన్లలో వీరు కీలక పాత్ర పోషించనున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళా శక్తికి నిదర్శనంగా, రాణి రుద్రమదేవి వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్నట్లుగా 'రుద్రమ' మహిళా పోలీస్ కమాండో బృందం రణక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వినూత్న ఆలోచనతో.. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్‌లో ఈ ఉమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ రూపుదిద్దుకుంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ శత్రువుల గుండెల్లో నిద్రపోయేలా ఈ బృందానికి కఠిన శిక్షణ ఇచ్చారు.ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగంలో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళా కానిస్టేబుళ్లలో అత్యంత ప్రతిభావంతులైన 21 మందిని ఈ ప్రత్యేక విభాగం కోసం ఎంపిక చేశారు. ఈ టీంలో కేవలం శారీరక దృఢత్వమే కాకుండా, మేధోపరంగానూ సత్తా ఉన్న వారు కూడా ఉన్నారు. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి



గుర్తింపు పొందిన వారితో పాటు ఎమ్మెస్సీ, ఎంసీఏ, ఎంబీఏ వంటి ఉన్నత విద్యావంతులు కూడా 'రుద్రమ' సైనికులుగా మారడం విశేషం.రుద్రమ టీంకు అందించిన శిక్షణ సాధారణమైనది కాదు. సుమారు నెలన్నర పాటు దేశంలోని ప్రతిష్టాత్మక ఎన్ఎస్‌జీ (బ్లాక్ క్యాట్స్), గ్రేహౌండ్స్ తరహాలో కఠినతరమైన కమాండో ట్రైనింగ్‌ను వీరికి ఇప్పించారు. నిత్యం 10 కిలోమీటర్ల పరుగు, రోప్ క్లైంబింగ్, అడవుల్లో కూంబింగ్ వంటి సవాళ్లను వీరు అధిగమించారు. ముఖ్యంగా ఏకే-47, ఎస్ఎల్ఆర్ వంటి భారీ ఆయుధాలను వాడటంలో వీరు ఆరితేరారు. కళ్లకు గంతలు కట్టుకుని సెకన్ల వ్యవధిలో వెపన్స్‌ను విడదీయడం, తిరిగి అమర్చడం వంటి 'బ్లైండ్ ఫోల్డ్' విద్యలో వీరు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు.కేవలం యుద్ధ తంత్రాలే కాకుండా.. ఆపద సమయాల్లో తోటి వారిని రక్షించడం, మ్యాప్ రీడింగ్ ద్వారా అడవుల్లో గమ్యాన్ని చేరడం వంటి సాంకేతిక అంశాల్లోనూ వీరికి పట్టు సాధించారు. కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలతో పాటు మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానంలోనూ శిక్షణ పొందారు. బాంబులను నిర్వీర్యం చేయడం వంటి ప్రాణాంతకమైన పనులను కూడా వీరు అలవోకగా చేసేలా తీర్చిదిద్దారు. ఈ శిక్షణ పొందిన మహిళా కమాండోలు తమ అనుభవాలను పంచుకుంటూ.. మొదట్లో ఆయుధాలు పట్టాలంటే భయపడేవారమని, కానీ ఇప్పుడు పురుష కమాండోలతో సమానంగా ఎలాంటి ఆపరేషన్ అయినా చేయగలమన్న ఆత్మవిశ్వాసం కలిగిందని గర్వంగా చెబుతున్నారు. వరంగల్ నగరంలో అల్లర్లు అణచడానికైనా, ప్రముఖుల బందోబస్తుకైనా, అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్లకైనా ఈ 'రుద్రమ' బృందం ఇప్పుడు ఒక శక్తివంతమైన ఆయుధంగా మారింది.

# కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ ఫ్రీ జంక్షన్

**హైదరాబాద్, జనవరి22( వెలుతురు):**
కేబీఆర్ పార్క్ చుట్టు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం నెలరోజుల్లో ప్రారంభం కానుంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతితో, రూ.1090 కోట్లతో ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సాయిల్ టెస్ట్ జరుపుతున్నారు. నిర్వాసితులకు టీడీఆర్ ఇచ్చేందుకు అంగీకరించారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు.కేబీఆర్ పార్క్ ప్రాంతంలో ట్రాఫిక్ మామూలుగా ఉండదు. ఈ సమస్య పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ చుట్టు ఫ్లైవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని తీసుకున్న నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. మరో నెలరోజుల్లోగా ఈ పనులు ప్రారంభం అవుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతి లభించడంతో పనులు త్వరలోనే మొదలవుతాయని భావిస్తున్నారు. రెండేళ్లలో ఈ ఫ్లైవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఈ ప్రతిపాదిత ఫ్లైవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంలో భాగంగా నేల పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి హెచ్-సిటీ ( హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రోగ్రామ్ కిందకు వస్తాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేబీఆర్ పార్క్ చుట్టు ఉండే భారీ ట్రాఫిక్‌ను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఐటీ కారిడార్ వైపు అంటే మదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మణికొండ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.ఎందుకంటే.. బంజారాహిల్స్ రోడ్





నంబర్ 10, 12, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, మాసాబ్ ట్యాంక్ మార్గాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. మరీ ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ఆఫీసు ముఖ్యవేళల్లో గంటల తరబడి వాహనాలు రోడ్ల మీద నిలిచిపోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని భావించిన సర్కార్.. ఈ మార్గంలో సిగ్నల్ ఫ్రీ జంక్షన్ కోసం 6 ఫ్లైవర్లు, 6 అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.ఇందుకు గాను ప్రభుత్వం రూ. 1090 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాంతాన్ని సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా అభివృద్ధి చేయడం వల్ల వాహనదారుల ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. సంవత్సరన్నర క్రితమే నేల పరీక్షలు చేసినా.. భూసేకరణ ఇబ్బందుల వల్ల ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు.ఈ క్రమంలో తాజాగా బల్దియా.. ప్రాజెక్టు వల్ల ఆస్తులు కోల్పోతున్న వారికి టీడీఆర్ ఇస్తామని హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రస్తుతం ఫ్లైవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధించిన సాయిల్ టెస్టింగ్ ప్రక్రియను ముమ్మరం చేశారు. దీని ఆధారంగా ఫ్లైవర్ల డిజైన్, నిర్మాణ విధానం, పిల్లర్ల ఎత్తును ఖరారు చేయనున్నారు. మరో రెండు రోజుల్లోనే సాయిల్ టెస్టింగ్ పూర్తి కానుందని, ఈ నేపథ్యంలో వచ్చే నెలలో నిర్మాణానికి సంబంధించిన పనులు మొదలుపెట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.ఈ ఫ్లైవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వల్ల సామాన్య ప్రజలతో పాటు కొన్ని వాణిజ్య సంస్థలు కూడా తమ ఆస్తులను కోల్పోతున్నాయి. ఈ క్రమంలో అధికారులు వీరికి పరిహారం గురించి ఒప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ నగదు పరిహారం కోరితే అక్కడున్న మార్కెట్ రేటుకు 2 రెట్లు ఎక్కువ ఇవ్వనున్నారు. లేదంటే టీడీఆర్ కోరితే మార్కెట్ విలువకు నాలుగు రెట్లు ఎక్కువ ఇస్తామని చెబుతున్నారు.

# 19 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

**హైదరాబాద్, జనవరి22( వెలుతురు):**
తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ హైదరాబాద్‌లో సొంతింటి కల కలిగిన వారి కోసం 289 రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నల్లగండ్ల, మియాపూర్, బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ 1బిహెచ్, 2బిహెచ్ ఫ్లాట్లను పారదర్శకమైన ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. సింగిల్ బెడ్రూమ్ ధరలు రూ. 13 లక్షల నుండి ప్రారంభం కాగా.. డబుల్ బెడ్రూమ్ ధరలు రూ. 19 లక్షలుగా నిర్ణయించారు. దరఖాస్తుదారులు జనవరి 31 లోపు టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలి. ఫిబ్రవరి 4, 5 తేదీల్లో లాటరీ డ్రా నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ నిబంధన కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి ప్రకటన విడుదల చేసింది. మంగళవారం (21-01-2026) నోటిఫికేషన్ జారీ చేస్తూ.. హైదరాబాద్ నగర పరిధిలోని కీలక ప్రాంతాల్లో నిర్మితమైన ఫ్లాట్లను లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ప్రకటించింది.ఈ పథకంలో భాగంగా పోచారం, బండ్లగూడ, మేడ్చల్ మల్కాజ్‌గిరి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న ఫ్లాట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 1బిహెచ్, 2బిహెచ్ ఫ్లాట్లు వివిధ విస్తీర్ణాల్లో అందుబాటులో ఉండగా.. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ధరలను నిర్ణయించారు. మొత్తం 289 ఫ్లాట్లను ఈ వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీజీఆర్ఎస్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు.1బిహెచ్ ఫ్లాట్ల విస్తీర్ణం సుమారు 523



నుంచి 645 చదరపు అడుగులు కాగా.. వాటి ధరలు రెగ్యులర్ ఫ్లాట్స్‌కు సుమారు రూ. 13 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు నిర్ణయించారు. అలాగే 2బిహెచ్ ఫ్లాట్లు 761 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. రెగ్యులర్ ఫ్లాట్ల ధరలు రూ.19 లక్షలుగా నిర్ణయించారు. ఇక మోడల్ ఫ్లాట్ల ధరలు ఒక చదరపు అడుగుకి రూ.2750 నుంచి రూ. 2500లుగా నిర్ణయించారు.. డబుల్ బెడ్రూమ్ ఫ్లాట్స్‌కు ఒక చదరపు అడుగుకి రూ.3200లుగా నిర్ణయించారు. ప్రతి ఫ్లాట్‌కు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాలతో పాటు పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఫ్లాట్ల కేటాయింపు పూర్తిగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో జరగనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఫిబ్రవరి 4 మరియు 5 తేదీల్లో లైవ్ లాటరీ డ్రా నిర్వహించనున్నారు. ఈ లాటరీ డ్రాను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో.. పూర్తి పారదర్శకత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుడి ఆదాయం నెలకు.. 1బిహెచ్ ఫ్లాట్లకు రూ. 35,000, 2బిహెచ్ ఫ్లాట్లకు రూ. 50,000గా నిర్ణయించారు. వీటితో పాటు.. నో హౌస్ సర్టిఫికేట్ ను డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు.. ప్రాజెక్ట్ సైట్ లో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారు, వారి కుటుంబ సభ్యులకు కొత్త జీహెచ్ఎంసీ పరిధిలో ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదని కండీషన్ పెట్టారు. వీటితో పాటు.. దరఖాస్తుదారుడు ఒక కుటుంబం నుంచి ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించాలి. ఆస్తిని ఇతరులకు బదిలీ చేయడానికి తప్పనిసరిగా లాక్ ఇన్ పీరియడ్ 5 ఏళ్ల వరకు ఉంటుందన్నారు.ఇక రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు సింగిల్ బెడ్రూమ్ ఫ్లాట్స్ కు టోకెన్ అడ్వాన్స్ రూ.లక్ష.. డబుల్ బెడ్రూమ్ ఫ్లాట్స్‌కు టోకెన్ అడ్వాన్స్ రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి గడువు జనవరి 31 సాయంత్రం 5 గంటల వరకు ఇచ్చారు. లాటరీలో ఎంపిక కాకపోయిన వారికి ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది.ఇక ఈ ఫ్లాట్లు నగరంలోని ఐటీ కారిడార్లు, రహదారులు, మెట్రో, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సమీపంలో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. స్వగృహ వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని.. సందేహాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే.. పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ధరల మధ్య ప్రభుత్వ ఆధ్వర్యంలో నమ్మకమైన గృహావకాశం పొందే అవకాశంగా ఈ స్వగృహ ఫ్లాట్ల విక్రయం నిలవనుంది. సొంతింటి కలతో ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందని చెప్పవచ్చు.

## ప్రైవేట్ బస్సులో మంటలు.. ప్రయాణికులు సురక్షితం

**పాలకొల్లు జనవరి22( వెలుతురు):**
స్థానికుల అప్రమత్తతతో బస్సు ప్రమాదం త్రుటిలో తప్పింది. సంబంధిత వివరాలకు వెళితే పాలకొల్లు నుండి హైదరాబాద్ కు కావేరి ట్రావెల్స్ పేరుతో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం అర్ధరాత్రి బయలుదేరింది బయలుదేరిన కొంతసేపటికి బస్సు రేర్ ఇంజన్లో మంటలు చెల రెగడంతో స్థానికులు గుర్తించి వెంటనే డ్రైవర్ ను అప్రమత్తం చేశారు. కంగారు పడ్డ ప్రయాణికులు బస్సు నుండి దిగి భయంతో వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న రవాణా శాఖ అధికారులు





ఘటన స్థలానికి చేరుకుని బస్సులో ప్రయాణికులను మరొక బస్సులో ఎక్కించారు. ఏసి కంప్రెసర్ వద్ద బెల్టు తెగి షార్ట్ సర్క్యూట్ తో మంటలు వచ్చాయని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదం ఏమి జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

# ఇక రెగ్యులర్ ధరలకే మనశంకర్ వరప్రసాద్ టిక్కెట్లు

చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన మూవీగానూ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఈ మూవీ రూ. 300కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది.ఇన్ని రోజులు తెలుగు రాష్ట్రాల్లో పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉండగా, ఇకనుంచి రెగ్యులర్ ధరకే టికెట్లు లభించనున్నాయి. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ మూవీకి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచుకునేందుకు పది రోజులు అనుమతి ఇచ్చాయి. ఇప్పుడు ఆ గడువు ముగియడంతో సాధారణ ధరకే టికెట్లు లభించనున్నాయి. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో అలరిస్తున్న మూవీ నేటినుంచి మరింత ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందని చిత్ర వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చిరంజీవి నటన, అనిల్ రావిపూడి టేకింగ్, భీమ్స్ మ్యూజిక్, చివరిలో వెంకటేశ్ మెరుపులు సినిమాను విజయపథంలో నడిపాయి. మరోవైపు ఈ మూవీ ఓవర్సీస్‌లోనూ అదరగొడుతోంది. ఇప్పటివరకూ 4.2 మిలియన్ డాలర్లు వసూలు చేసి 5 మిలియన్ క్లబ్ వైపు పరుగులు తీస్తోంది. చిరంజీవి సినీ ప్రయాణంలో అతిపెద్ద విజయంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' నిలవడంపై పవన్ కల్యాణ్‌కు చెందిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, చిరు బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. 'మెగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సందర్భంగా చిరంజీవి గారికి, అలాగే చిత్ర యూనిట్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చిరు అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో విజయవంతమైన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. చిరంజీవి, వెంకటేశ్ ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. భీమ్స్ సిసిరోలియో అద్భుత సంగీతం, ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యే చిత్రాన్ని అందించిన నిర్మాతలు సాహు గారపాటి, సుష్మితకు ప్రత్యేక అభినందనలు అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పేర్కొంది.







# బోర్డర్-2 విడుదలకు గల్ఫ్ దేశాలు నిరాకరణ ?

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.




# విశాల్, తమన్నా 'మొగుడు' మూవీ టైటిల్ ప్రోమో విడుదలైంది..భలే ఉందే!

హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 22 :
టాలీవుడ్ లోనూ మార్కెట్ ఏర్పరచుకున్న కోలీవుడ్ హీరో విశాల్?. ఆయన నటించే తమిళ సినిమాలను తెలుగులోనూ డబ్ చేసి రిలీజ్ చేస్తుంటారు. గతేడాది సెట్స్ మీదకు తీసుకెళ్లిన 'మకుటం' సినిమాని వివిధ కారణాలతో హోల్డ్ లో పెట్టారు. సుందర్? సి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రాన్ని ముందుకు తీసుకొచ్చారు. దీనికి 'పురుషన్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. తెలుగులో 'మొగుడు' అనే పేరుని ఖరారు చేశారు.మొగుడు' చిత్రంలో విశాల్ సరసన తమన్నా భాటియా హీరోయిన్ గా నటిస్తోంది. యోగిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్ ప్రోమోని రిలీజ్ చేశారు. దాదాపు 5 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియో ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఇందులో విశాల్ - తమన్నా భార్యాభర్తలుగా కనిపించారు.కామెడీ, యాక్షన్? మిక్స్ చేసి 'మొగుడు' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ఈ ప్రోమో చూస్తే అర్థమవుతోంది.

# చిరు మూవీలో కృతిశెట్టి

'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.



# 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల




మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ జనవరి 26న, అంటే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ÷ట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయోలెంట్ లుక్‌లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.



# హిందీలో సక్రాంతికి వస్తున్నాంలో రాశీఖన్నా

దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పుడప్పుడూ అవకాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక్ చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.




# ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్

బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇండియన్ ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. అలాగే అక్షయ్ ఖన్నా చేసిన స్పెషల్ రోల్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. దురంధర్ మూవీ త్వరలోనే ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ప్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ వార్త బయటకు రావడంతో థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులతో పాటు, ఇప్పటికే చూసినవాళ్లు కూడా మళ్లీ మళ్లీ చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఓటీటీలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.థియేటర్ కలెక్షన్లతోనే కాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్న విషయం తెలిసిందే. దురంధర్ సీక్వెల్‌ను మార్చి 19న విడుదల చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.



## దేవరపల్లి భాగ్యమ్మ & శిగ జంగమ్మ

**ఆదిభట్ల వెలుతురు జనవరి 22:**
గురువారం రోజున ఆదిభట్ల మున్సిపాలిటీ శిగ వీరస్వామి గౌడ్, కొంగరకలాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 1 తరగతి నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు శిగ విజయలక్ష్మి వీరస్వామి గౌడ్ మా కుమారుడైన శిగ భారత్వాజ్ గౌడు జన్మదిన సందర్భంగా 71 మంది విద్యార్థులకు మరియు అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరపల్లి భాగ్యమ్మ, శిగ జంగమ్మ వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కొంగరకలాన్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల లో పంపిణీ చేసిన శిగ వీరస్వామి గౌడ్ ను వారి కుమారుడైన శిగ భరాత్వాజ్ గౌడు గురించి మాట్లాడుతూ అమెరికాలో ఎమ్మెస్ చేస్తున్న మన స్కూల్ విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు. ఉడతల వీరస్వామి గౌడ్ మాజీ గ్రామపంచాయతీ నెంబర్ మాట్లాడుతూ అమెరికాలో ఎమ్మెస్ చదువుతున్న శిగ భరత్వాజ్ గౌడు కు జన్మదిన శుభాకాంక్షలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని దీవిస్తూ విద్యార్థిని విద్యార్థులు మీరందరూ ఆదర్శంగా తీసుకుని కష్టపడి ఇష్టంగా చదివి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, అడ్వకేట్ ఉన్నత చదువులు చదువుకొని మనకు చదువులు చెప్తున్నా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శిగ భారత్వాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉడుగుల ప్రభాకర్ గౌడ్, కాకి శ్రీకాంత్ ముదిరాజు, నాయిని నిరంజన్ గౌడ్, ఉడుగుల మధుసూదన్ గౌడ్, శిగ రాజు గౌడ్, నరసింహ గౌడ్, గణేష్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాములు, మాధవి, అంగన్వాడీ టీచర్ సంగీత తదితరులు పాల్గొన్నారు


















## గృహజ్యోతి దరఖాస్తుల పేరుతో మహిళల తిప్పలు

**కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మున్సిపల్ మరియు మండల పరిధిలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మరియు తిరస్కరించబడిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కోహిర్ వైస్ ప్రెసిడెంట్ ఫిర్దౌస్ సర్వార్ నేతృత్వంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్దౌస్ సర్వార్ మాట్లాడుతూడ గృహజ్యోతి పథకం లబ్ధిదారులైన మహిళలు తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్నప్పటికీ అనేక మంది లబ్ధిదారుల దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం, కొన్నింటిని సరైన కారణాలు లేకుండా తిరస్కరించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చేస్తే మహిళలు ఒకే చోట తమ దరఖాస్తులను నమోదు చేసుకుని, సమస్యలపై స్పష్టమైన సమాచారం పొందడంతో పాటు త్వరితగతిన పరిష్కారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి గృహజ్యోతి పథకం దరఖాస్తులన్నింటినీ సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని ఫిర్దౌస్ సర్వార్ డిమాండ్ చేశారు.

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రికల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయినాథ్...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిది కోహిర్ మండలంలోని పిచరగడి పాత తండా గ్రామపంచాయతీలో గురువారం నాడు జరిగిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ లో సబ్ ఇంజనీర్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జహీరాబాద్ డివిజన్ సెక్రటరీ రామావత్ సాయినాథ్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పవర్ ను సన్మానించి భారత రాజ్యాంగం పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామవత్ సాయినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే చట్టాలు, ప్రాథమిక హక్కులు, విదులపై అవగాహన కలిగి ఉంటుందని, రాజ్యాంగం ప్రసాదించిన అన్ని అవకాశాలను షెడ్యూల్ కులాలు, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవసోత్ శంకర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, రాథోడ్ రవి ఐకెపి, రాథోడ్ వినోద్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొహీర్ మండలం, రామావత్ విజేందర్, కేతవత్ అనిల్ తదితరులు పాల్గొన్నరు.

## జహీరాబాద్‌లో 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఆవిష్కరణ

**- అభివృద్ధి పేరుతో మోసం చేసిందని కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నేతల తీవ్ర విమర్శలు...**




**జహీరాబాద్ వెలుతురు జనవరి 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం లతో కలిసి స్థానిక శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు 'కాంగ్రెస్ బాకీ కార్డు' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూడ గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో జహీరాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి ప్రజల ముందే ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వార్డులో సగటున కోట్ల రూపాయల వరకు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు. "ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు" అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధాలకు అంబాసిడర్‌గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అభివృద్ధి లేకుండా కేవలం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, ఆయన మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని పరిస్థితి తల్లిదండ్రుల్లో ఏర్పడిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని నేతలు ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 37 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పట్టణంపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఆర్.సుభాష్, గడ్డం జనార్ధన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్, విశ్వేశ్వర్, బరూర్ దత్తాత్రి, వెంకట్ సాగర్, నసీర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ శాంతి ప్రతిపాదన

**బోర్డ్ ఆఫ్ పీస్ పత్రంపై సంతకం**




**దావోస్,జనవరి 22( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం దావోస్‌లో ఇతర వ్యవస్థాపక సభ్యులతో కలిసి 'బోర్డ్ ఆఫ్ పీస్' పత్రాలపై సంతకం చేశారు. ఈ బోర్డ్ ఆఫ్ పీస్ అంతర్జాతీయ సంఘర్షణలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసింది. ఈ బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరమని పలు దేశాలకు ఆహ్వానాల్ని పంపారు. ట్రంప్ ఆహ్వానం మేరకు బోర్డ్ ఆఫ్ పీస్ ప్రతిపాదనకు అర్జెంటీనా, అర్మేనియా, అజర్‌బైజాన్, బహ్రెయిన్, బెలారస్, ఈజిప్ట్, హంగేరి, కజికిస్తాన్, మొరాకో, పాకిస్తాన్, యుఎఇ ఆమోదం తెలిపాయి. అయితే ఇప్పటికీ చైనా, జర్మనీ, ఇటలీ, పరాగ్వే, రష్యా, స్లోవేనియా, టర్కీ, ఉక్రెయిన్‌తో సహా అనేక దేశాలు ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపలేదు. కాగా, ఇజ్రాయిల్ దాడికి గాజా చిన్నాభిన్నమైంది. గాజాలో శాంతిని నెలకొల్పి.. దాని పునర్నిర్మాణం కోసం ఈ బోర్డ్ ఆఫ్ పీస్‌ను ట్రంప్ ఏర్పాటు చేశారు. ఇందులో చేరేందుకు ఆయా దేశాలు చెల్లిచిన డబ్బుతో.. గాజాను పున:నిర్మించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

## తెలుగు సినిమాలకు గద్దర్ అవార్డులు

**- ఫిబ్రవరి 3లోగా దరఖాస్తులకు ఆహ్వానం**

**హైదరాబాద్,జనవరి 22( వెలుతురు):**
2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్–2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు. ఈ గద్దర్ అవార్డులకు అర్హులైన నిర్మాతలు, ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చని, తగిన డాక్యుమెంట్లతో కూడిన ఎంట్రీల సమర్పణకు ఫిబ్రవరి 3 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ అవార్డుల వివరాలు వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను కోరారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com